ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 02, జూన్ 2026 | 16 పేజీలు




# ఉద్యమాల గుమ్మం ఖమ్మం

- తొలి, మలిదశ ఉద్యమంలో అలుపెరగని పోరు... !!
- మలిదశ ఉద్యమానికి పురుడు పోసిన ఖమ్మం
- కేసీఆర్ ఆమరణంతో ఎగిసిన పోరుజెండా..!
- తెలంగాణ తొలికేక ఖమ్మం...
- వలసవాదుల దోపిడీపై గర్జించిన ఉద్యమగుమ్మం
- రక్తతర్పణంతో ఉద్యమానికే ఊపిరిలూదిన పోరుబిడ్డలు
- మలిదశ ఉద్యమంలోనూ మడమతిప్పని పోరాటం
- పలు సంచలనాలకు కేంద్రంగా ఖమ్మం
- నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

మా నీళ్ల మాకే.. మా నిధులు మాకే.. మా ఉద్యోగాలు మాకే.. ఇవే తెలంగాణ ఉద్యమ నినాదాలు.. వలసవాదుల దోపిడీకి వ్యతిరేకంగా స్వరాష్ట్ర సాధన పోరాటానికి నాంది పలికారు ఖమ్మం బిడ్డలు.. ఉమ్మడి పాలకుల ప్రాంతీయ వివక్షపై పిడికెళ్లెత్తి ఖైజై తెలంగాణ' అంటూ తొలికేక పెట్టారు స్తంభాద్రి వాసులు... నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షకు పురుడు పోసిన ఉద్యమ ఖిల్లా

# జూలై నెలాఖరులోపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి



2వ పేజీలో...

- సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్‌ను సందర్శించిన తుమ్మల
- మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలపనుల పురోగతి పై అధికారులతో సమీక్ష
- ఈ ప్రాంత రైతుల త్యాగాలు మరువలేనివి,వారిని కాపాడుకుంటాం
- బ్లాస్టింగ్‌లో దెబ్బతిన్న ఇల్లులకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తాం
- ఈ సీజన్ లోనే తుమ్మలచెరువు కు సాగు నీరు అందిస్తా
- రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టమైన హామీ

అశ్వాపురం,ప్రభాతవార్త,జూన్ 01

అశ్వాపురం మండలం లోని సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ దగ్గర ఏర్పాటు చేస్తున్న మారెల్లపాడు ఎత్తిపోతల పథకం పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,

# పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, జూన్ 1 ప్రభాతవార్త

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడీఓసీ కార్యాల యంలో జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్,

16వ పేజీలో...












# ఉద్యమ గుమ్మం ఖమ్మం..

## మొదటి పేజీ తరువాయి..

పోరులు, సీమాంధ్ర కర్కషమూకల తుపాకీ తూటాలకు గుండెలెదురొడ్డి పోరాడారు.. తెలంగాణ తొలిపోరులో రక్త తర్పణంచేశారు... నాటి 1969 నుంచి మలిదశ ఉద్యమంలో మడమతిప్పని పోరాటపటిమను ప్రదర్శించారు.. అమరుల త్యాగాలను గుండెలకత్తుకున్న ఖమ్మంమెట్టు మలిదశ ఉద్యమంలోనూ అలుపెరగని పోరు చేశారు... ఆరు దశాబ్దాల ప్రజాకాంక్షను భుజానికెత్తుకున్న ఉద్యమనేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షచేపట్టి ప్రాణత్యాగానికి సిద్ధపడితే.. ఆంధ్రా పాలకులు ఆయన్ని ఖమ్మానికి తరలిస్తే.. జిల్లా ప్రజలు చూపించిన తెగువ అంతా, ఇంతా కాదు.. ఎవరూ ఊహించని విధంగా తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచి. సీమాంధ్ర పాలకుల ప్రాంతీయ వివక్ష, వలసవాదుల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి ఖమ్మం జిల్లా నాంది పలికింది. నిర్బంధాలను ఖాతరు చేయకుండా జై తెలంగాణ అంటూ తొలికేక పెట్టింది. నిధులు, నీళ్లు, ఉద్యోగాల్లో ఎదురవుతున్న వివక్షను జీర్ణించుకోలేక 1969 లోనే జై తెలంగాణ అంటూ గర్జించింది. స్వరాష్ట్రం, స్వపరిపాలన కోరుతూ ప్రత్యేక రాష్ట్రం నినాదానికే పురుడుపోసింది. ఈక్రమంలో జిల్లాకు చెందిన ఎందరో ముద్దుబిడ్డలు రక్తం చిందించారు. ఆంధ్రా పోలీసు తూటాలకు ప్రాణాలను ఫణంగాపెట్టారు. ఆ మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకున్న పోరాటాల పురిటిగడ్డ మలిదశ ఉద్యమంలోనూ మడమతిప్పలేదు. విద్యార్థి, మేధావి, కార్మిక, కర్షకులు, పలు పార్టీల నేతలు, కుల, వృత్తి సంఘాల నాయకులు, కార్యకర్తలు ఉద్యమంలో పాల్గొన్నారు. పోలీసు నిర్బంధాలను సైతం ఏమాత్రం లెక్కచేయలేదు. ప్రభుత్వ ఉద్యోగులు పాలకుల బెదిరింపులను పక్కనబెట్టారు. భావి జీవితాలకోసం తమ జీవితాలనే (కొలువులనే) ఫణంగా పెట్టి ఉద్యమించారు. అన్ని అడ్డంకులను, కుట్రలను చేదించుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు దేశరాజధాని సాక్షిగా పార్లమెంటులో ఆమోద ముద్ర వేసుకునేంత వరకు సబ్బండ వర్ణాలు అలుపెరగని పోరాటం చేశారు.......తెలంగాణ తొలికేక ఖమ్మానిదే...తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వంతో విప్లవ భావజాలాన్ని పుణికి పుచ్చుకున్న ఖమ్మం బిడ్డలు ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగాల్లో జరుగుతున్న అన్యాయంపై తిరుగుబాటు జెండెత్తారు. మా నీళ్ల మాకే కావాలని, మా నిధులు మాకే కేటాయించాలని, మా కొలువులు మాకే ఇవ్వాలని పోరుబాట పట్టారు. జై తెలంగాణ అంటూ తొలికేక పెట్టారు. పాలకుల ప్రాంతీయ వివక్ష, ముల్కీ, నాన ముల్కీ అంశంపై 1969 జనవరి 8వ తేదీన తెలంగాణ ముద్దుబిడ్డ అన్నాబత్తుల రవీంద్రనాథ్ ప్రత్యేక తెలంగాణ ఎజెండాను భుజానికెత్తుకున్నారు. ఖమ్మం నడిబొడ్డున గాంధీచౌక్లో అత్యంత ప్రజాస్వామ్య పద్దతిలో ఆమరణ నిరహార దీక్షకు పూనుకున్నారు. ఖమ్మానికే చెందిన సింగరేణి ఉద్యోగి కొలిశెట్టి రాందాసు, కైలాసనాథ్, నిమ్మల శంకర్రావు, కవిరాజమూర్తి, కోలాహలం వెంకటేశ్వరరావు, వీ రామస్వామి, అర్వపల్లి సుధాకర్, అర్వపల్లి విద్యాసాగర్ లాంటి సహచరులు వెన్నంటి ప్రోత్సహించగా అన్నాబత్తుల రవీంద్రనాద్ ఒక్కడే జనవరి 8 నుంచి 22 వరకు దీక్షను కొనసాగించారు. దాదాపు 14 రోజులపాటు అన్నపానీయాలు ముట్టకుండా, ప్రాణాలను ఫణంగాపెట్టి ప్రత్యేకరాష్ట్రం కోసం ఉద్యమించారు. ఆపోరాటమే మహోత్తర తెలంగాణ ఉద్యమ సంగ్రామానికి నాంది పలకటం విశేషం. ఆయన దీక్షతో మేల్కొన్న తెలంగాణ సమాజం ఒక్కసారిగా ఉప్పెనై ఎగిసింది. విద్యార్థులు పిడికెళ్లెత్తి పోరాడుతుంటే, రాజకీయ పార్టీల నేతలూ జతకలిశారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం పోరాటంలో పాల్గొన్నరు.తొలి అమరవీరులు మనవారే...తెలంగాణ రాష్ట్రంకోసం జిల్లావాసులు అత్యంత ప్రజాస్వామ్యయుతంగా ఆమరణ నిరహారదీక్ష చేస్తుంటే సీమాంధ్ర పాలకులు నిర్బంధాన్ని తీవ్రతరం చేశారు. ప్రత్యేకవాదాన్ని అణచివేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చి పోలీసులను ఉసిగొల్పారు. జైళ్లలో నిర్భందించి, జైతెలంగాణ అన్నవారిని చితక్కొట్టించారు. దీనికి నిరసనగా జనవరి 17న ఆంధ్రా ఉద్యోగులుండే ప్రాంతంపై కొందరు బాంబులు విసిరారు. ప్రతిగా సీమాంధ్ర కర్కష పోలీసులు తెలంగాణ వాదులపై తుపాకీ తూటాల వర్షం కురిపించారు. ఈకాల్పుల్లో జిల్లా ముద్దుబిడ్డలు కే రాంచందర్, యండీ దస్తగీర్ లు వీరమరణం పొందారు. మరో విద్యార్థి రాజారావు తీవ్రగాయాలపాలయ్యాడు. స్వరాష్ట్రం కోసం జరిగే పోరులో ఉద్యమబిడ్డలు కన్నుమూశారన్న సంగతి తెలిసిన యావత్ తెలంగాణ సమాజం కన్నెర్ర చేసింది. నాటి పాలకుల, పోలీసుల ఆగడాలకు వ్యతిరేకంగా హైదరాబాద్లో విద్యార్థులు ఉస్మానియా రైల్వేస్టేషన్కు నిప్పుపెట్టారు. ఇది సహించని కాకీ మూకలు భాగ్యనగరం సాక్షిగా వందలమంది విద్యార్థులను హతమార్చారు. ఇందులో ఖమ్మం జిల్లా గార్లకు చెందిన తెలంగాణ ముద్దుబిడ్డ ప్రకాశ్ జైన్ అశువులు బాశారు. వారి త్యాగం అజరామరమైనది. అమూల్యమైనది..... అగ్గి రాజేసిన ఖిఅన్నాబత్తులఖి ఆమరణం..!ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకున్న ఖమ్మం బిడ్డలు తిరుగుబాటు జెండెత్తారు. పిడికిలి బిగించి జై తెలంగాణ అంటూ తొలికేక పెట్టారు. ఈక్రమంలో ఖమ్మానికే చెందిన సింగరేణి ఉద్యోగి కొలిశెట్టి రాందాసు, కైలాసానాథ్, నిమ్మల శంకర్రావు, కవిరాజమూర్తి, కోలాహలం వెంకటేశ్వరరావు, వీ రామస్వామి, అర్వపల్లి సుధాకర్, అర్వపల్లి విద్యాసాగర్ లాంటి సహచరులు వెన్నంటి ప్రోత్సహించగా 1969 జనవరి 8వ తేదీన అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఆమరణ నిరహారదీక్షకు పూనుకున్నారు. తెలంగాణ వస్తేనే ఆంధ్రోళ్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని భావించి ఖమ్మం నడిబొడ్డు గాంధీచౌక్లో అత్యంత ప్రజాస్వామ్య పద్దతిలో పోరాట పంథాను ప్రారంభించారు. అన్నాబత్తుల రవీంద్రనాద్ ఒక్కడే జనవరి 8 నుంచి 22 వరకు దీక్షను కొనసాగించారు. దాదాపు 14 రోజులపాటు అన్నపానీయాలు ముట్టకుండా, ప్రాణాలను ఫణంగాపెట్టి ప్రత్యేకరాష్ట్ర ఉద్యమానికి పురుడుపోశారు. ఆపోరాటమే మహోత్తర తెలంగాణ ఉద్యమ సంగ్రామానికి నాందిపలికింది. ఆయన దీక్షతో మేల్కొన్న తెలంగాణ సమాజం ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసింది. ఉద్యమనేతలందరినీ అక్రమంగా అరెస్టుచేసి జైళుకు తరలించారు. లాఠీలతో కుళ్లపొడిచారు. అయినా తెలంగాణవాదం నీరసించి పోలేదు. నివురుగప్పిన నిప్పులా, మబ్బులచాటు సూర్యుడిలా ఉండిపోయింది...మలిదశ ఉద్యమానికీ పురుడు పోసినం...పాలకుల కుట్రలు, రాజకీయ నాయకుల దిగజారుడు తనం వలన యావత్ తెలంగాణ వ్యాప్తంగా 1969లో ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం నీరుగారింది. కాదుకాదు నివురుగప్పిన నిప్పులా, మబ్బుల మాటున దాగిన సూర్యుడిలా ఉండిపోయింది. ఈక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్సార్ చూపిన తొవ్వలో తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ప్రత్యేకరాష్ట్ర ఆకాంక్షను భుజానికెత్తుకున్నారు. అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఇచ్చిన స్ఫూర్తితో, 2009 నవంబర్ 29న ఆమరణ నిరహార దీక్షకు పూనుకున్నారు. కేసీఆర్ చచ్చుడా,, తెలంగాణ వచ్చుడా అనే నినాదంతో ముందుకు కదిలారు. దీంతో గడగడలాడిన సీమాంధ్ర పాలకులు కేసీఆర్ను అదేరోజు అరెస్టు చేసి ఖమ్మానికి తీసుకువచ్చారు. ఇక్కడైతే వలసవాదులు, సమైక్యవాదులు ఎక్కువగా ఉన్నారు, ఎలాంటి సమస్యా తలెత్తదని భావించారు. తద్వారా తెలంగాణ ఉద్యమాన్ని అణగదొక్కవచ్చని కలలుగన్నారు. కానీ వారి ఆశలు అడియాశలయ్యాయి. మలిదశ ఉద్యమకర్తను అరెస్టుచేసి ఖమ్మానికి తీసుకు వస్తున్నారన్న విషయం తెలియగానే, శక్తులన్నీ ఏకమయ్యాయి. రాజకీయ పక్షాలు, విద్యార్థి, ఉద్యోగ, మేధావులు, న్యాయవాదులు, కుల, వృత్తి సంఘాలవారు కేసీఆర్కు అండగా నిలబడ్డారు. పోలీసులతో కొట్లాడారు. దెబ్బలు తిన్నారు. జిల్లా ఉద్యమబిడ్డల పోరాటానికి ముచ్చటపడిన కేసీఆర్ జిల్లా జైళు, ఆతర్వాత జిల్లా ప్రభుత్వాసుపత్రిలోనే దీక్షను కొనసాగించారు. ఇదే పది జిల్లాల మలిదశ ఉద్యమానికి మరోమారు నాంది పలికింది...గుబాలించిన ఖిగులాబీఖి దండు ...ప్రత్యేకరాష్ట్ర సాధనకోసమే పురుడు పోసుకున్న టీఆర్ఎస్, పురిటిగడ్డపై అలుపెరగని పోరాటం చేసింది. సమైక్యవాదుల అడ్డాగా ఉన్న ఉద్యమగుమ్మాన్న ఆపార్టీ అనేక ఉద్యమాలు చేపట్టింది. స్వంతంగా చెప్పుకోదగ్గ బలం లేకపోయినా ప్రజల మద్దతును కూడగట్టి తెలంగాణరాష్ట్ర సాధనలో తనదైన రీతిలో కొట్లాడింది. రాష్ట్ర పొలిటికల్ జేఏసీ లేదా టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ కోసం ఏపిలుపునిచ్చినా వెనకడుగువేయలేదు. సకలజనుల సమ్మె ఉదృతంగా సాగుతున్న సమయంలో జిల్లా కేంద్రంలో ఆపార్టీ నాయకులు ప్రభుత్వ కార్యాలయాలను ఏపీకి బదులు టీజీగా మార్చి, సమైక్యవాదానికి స్థానం లేదని తేల్చిచెప్పారు. అనేకమార్లు ఆపార్టీ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్రరావు, రాజయ్య, సీనియర్ నాయకులు కేశవరావు తదితరులను జిల్లాకు రప్పించి, తెలంగాణ వాదానికి మద్దతు కూడగట్టారు. అడుగడునా సీమాంధ్ర నేతల విగ్రహాలున్న జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలను నెలకొల్పారు. సీమాంధ్ర విష సంస్కృతి నిండిన ఉద్యమగుమ్మాన తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితను రప్పించి తెలంగాణ సాంప్రదాయ పండుగైన బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈక్రమంలో అప్పటి టీఆర్ఎస్ జిల్లా కన్వీనర్ దిండిగాల రాజేందర్తో పాటు అనేక మంది నాయకులు, టీఆర్ఎస్వీ, టీఆర్ఎస్వై నాయకులు కటకటాల పాలయ్యారు...కేసీఆర్ ఆమరణంతో ఎగిసిన పోరుజెండా..!ఖమ్మం సీమాంధ్ర వలసవాదులకు అడ్డా. సమైక్యవాద పార్టీలకు నెలవు. ఎక్కడచూసినా తెలంగాణ వ్యతిరేక శక్తులే. రాజకీయనేతలు, ఉన్నతాధికారులు, వ్యాపారవర్గాలంతా సమైక్యవాదులే. ఈకారణంగా తెలంగాణకోసం ప్రాణాలనే ఫణంగాపెట్టిన కేసీఆర్ 2009, నవంబర్ 29న ఆమరణ నిరహార దీక్షకు పూను కున్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రోశయ్య సర్కార్ కేసీఆర్ను అరెస్టుచేసి ఖమ్మానికి తరలించాచి 36 గంటలపాటు ఉంచారు. ఇక్కడైతే తెలంగాణవాదం తక్కువగా ఉంటుందని, ఎలాంటి సమస్యా తలెత్తబోదని భావించింది. కానీ వారి అంచనాలను పటాపంచలు చేస్తూ ఉద్యమగుమ్మం మరోమారు తన సత్తాను చాటింది.

# జూలై నెలాఖరులోపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూన్ నాటికి పూర్తికావాల్సి న పనులు ఇప్పటికీ ఎందుకు పూర్తికాలేదని అధికారులను ప్రశ్నించారు.పనుల ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, నిర్దేశిత గడువుల్లో పనులు పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, జూలై నెలాఖరులోపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.పినపాక నియోజకవర్గ రైతులే సీతారామ ఎత్తిపోతల పథకం కోసం తొలుత భూములు అందించారని గుర్తుచేసిన మంత్రి, ఈ ప్రాజెక్టు ద్వారా మొదటగా పినపాక నియోజకవర్గ రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభు త్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సాగునీటి వసతుల కల్పన ద్వారా వ్యవసాయా భివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఇప్పటివరకు రూ.10 వేల కోట్లు వ్యయం చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలంటే ఇంకా రూ.9 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చొరవతో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణ పనుల కోసం ఇప్పటికే రూ.4 వేల కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం, భూసేకరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేస్తే వచ్చే ఏడాది నాటికి పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు .ఖమ్మం జిల్లాకు చెందిన సుమారు ఏడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టు అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు పూర్తయితే 38 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం అందుబాటులోకి వచ్చి, ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని విస్తారమైన ఆయకట్టుకు సాగునీరు అందించగలమని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువను ప్రారంభ స్థానం నుంచి చివరి వరకు పూర్తిస్థాయిలో శుభ్రపర చాలని అధికారులను ఆదేశించారు. కాలువల్లో ఎక్కడైనా మట్టి పేరుకుపోయిన ప్రాంతాలు, జారిన గట్లు లేదా ఇతర అవరోధాలు ఉంటే వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో నీటి విడుదలకు ముందే కాలువలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా నిర్వహణ పనులను వేగవంతం చేయాలని, రైతులకు సాగునీరు సకాలంలో అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మౌలిక సదుపాయాల కోరుతూ సర్పంచ్ మఠ్రి సంధ్య వినతి పత్రంసీతారామ పంప్ హౌస్ సందర్శనకు విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మొండికుంట సర్పంచ్ గ్రామంలోని మౌలిక సదుపా యాల ఏర్పాటును కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. సీతారామ పంపు హౌస్ నిర్మాణంలో భాగంగా జరిగిన బ్లాస్టింగ్ గ్రామంలోని ఇల్లులు కొన్ని ధ్వంసమై బీటలు వారాయని వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని,తుమ్మల చెరువు తూములు, షట్టర్లు కాలువలు మరమ్మతులు చేయాలని,సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్,కెనాల్ భూ సేకరణకు సహకరించిన, త్యాగం చేసిన రైతుల భూములకు సాగునీరు త్వరితగతిన అందించాలని, ప్రధాన రహదారి నుంచి నవోదయ పాఠశాల వరకు రహదారిని త్వరగా నిర్మించాలని గ్రామపంచాయతీ సర్పంచ్ మఠ్రి సంధ్య, మాజీ ఎంపీపీ కొలుమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మఠ్రి మల్లారెడ్డి, భూ నిర్వాసితులు కొల్లు ఉప్పల్ రెడ్డి తదితర రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ కెనాల్ నిర్మాణానికి మాజీ సర్పంచ్ మఠ్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,స్థానిక రైతు కొల్లు ఉప్పల్ రెడ్డి స్థానిక రైతాంగం త్యాగాలు మరువలేనీ వని బీజి కొత్తూరు గ్రామానికి అన్ని విధాల సహకరిస్తామని రహదారి నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మాజీ సర్పంచ్ మఠ్రి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి సహకారంతో తుమ్మల చెరువు షట్టర్లు కాలువలు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని నీటిపారుల శాఖ అధికారులను తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బూరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ మచ్చ నరసింహారావు,సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారినిగా తేజస్వి బాధ్యతలు స్వీకరణ

చంద్రుగొండ, ప్రభాతవార్త

చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారినిగా కే తేజస్వి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం చంద్రుగొండ లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ భవన్ (రేంజ్ కార్యాలయంలో) ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఏడుళ్ళ బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా చంద్రగొండ వచ్చారు. ఇక్కడ రేంజ్ అధికారిగా పనిచేస్తున్న సిహెచ్ ఎల్లయ్య సత్తుపల్లికి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రెంజర్ ను కార్యాలయం సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ లక్ష్మీపతి, సెక్షన్ ఆఫీసర్లు ఎం వెంకటేశ్వర్లు, బీట్ ఆఫీసర్లు మదన్ లాల్, డి నరసింహారావు, ఆర్వి నరసింహారావు, అరుణ, జూనియర్ అసిస్టెంట్ దమయంతి, కంప్యూటర్ ఆపరేటర్ వెంకట్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## నందిపాడులో నూతన గృహప్రవేశాలు

అశ్వారావుపేట రూరల్, జూన్ 1 (ప్రభాతవార్త):
మండలంలోని నందిపాడు గ్రామపంచాయతీ లో నూతన గృహప్రవేశాలు



కార్యక్రమంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసవరపు వెంకటేశ్వరరావు, నందిపాడు గ్రామ సర్పంచ్ కురం దుర్గమ్మ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మడకం వెంకటేశ్వర్లు, కడియాల నాగరాజు, షేక్ బాషా, పద్దం సీతమ్మ, సప్కా సూర్య ప్రకాష్, వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చరిత్రను సృష్టిస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

కామేపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):
ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడం జరిగిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. కామేపల్లి మండలం పింజరమడుగు, పింజరమడుగు తండ గ్రామాలలో సోమవారం ఇందిరమ్మ గృహప్రవేశాల కార్యక్రమాన్ని లాంఛనంగా సాంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు. పండుగ వాతావరణం లో కోలాహలంగా గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని శాలువా కప్పిసత్కరించారు. లబ్ధిదారులను వారు అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రజా ప్రభుత్వం మరో చరిత్రను సృష్టిస్తోందని అన్నారు. అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగు తుందన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకొని ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభివృద్ధి ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, సర్పంచ్‌గుగులోత్ భాష, ఉప సర్పంచ్ విజం నాగభూషణం, హౌసింగ్ ఏఈ బేబీ, పంచాయతీ కార్యదర్శి గోపిక, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీర భద్రం, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు, అరేమ్ రవి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ, మాజీ ప్రజా ప్రతినిధులు మాలోత్ సరి రామ్ నాయక్, దొడ్డిగర్ల సుందరం, అజ్మీర రాందాస్ నాయక్, రాయల లక్ష్మయ్య, భూక్య సీతారాములు, లబ్ధిదారులు, గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిఆర్పి మోహన్, మాజీ సర్పంచ్ గుగులోత్ దేవి, తాళ్లగూడెం, కొమ్మినేపల్లి, టేకుల తండా సర్పంచులు లకావత సునీత, ధరావత్ అనురాధ, రెడ్యా, పంచాయితీ సిబ్బంది మల్లెంపాటి వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ లైన్మెన్ పుట్టల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఎరువులు, విత్తనాలు రైతులకు ఉచితంగా ఇవ్వాలి

**ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా**

దమ్మపేట, జూన్ 1 (ప్రభాతవార్త):
ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఉచితంగా ఇవ్వాలని, పాత రుణాలు రద్దుచేసి కొత్తగా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భారీ మోటార్ సైకిల్



ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ రైతాంగానికి వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు సగం సబ్సిడీపై ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని, కనీస మద్దతు ధరలు నిర్ణయించి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కల్తీ విత్తనాలు, పురుగుమందులను అరికట్టాలని, కల్తీ విత్తన వ్యాపారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వలన నష్టపోయిన అరటి, మామిడి ఇతర పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం భారతదేశ ఆర్థిక వ్యవస్థ నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, మోదీ పాలన గొప్పలు చెప్పుకుంటుందనారు అలాంటప్పుడు పెట్రోల్, డీజిల్, సి ఎన్ జి ధరలను దాదాపు ప్రతిరోజు ఎందుకు పెంచుతున్నదని ప్రశ్నించారు. పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం మద్దతు ధరలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పండూరి వీరబాబు, కుంజ కాంతారావు, తామ రాముడు, కుంజ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## విధేయతకే పట్టం కట్టిన ఎమ్మెల్యే మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునూరీ

తల్లాడ జూన్ 1 (ప్రభాతవార్త)
తల్లాడ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునూరి లక్ష్మీ రెడ్డిని నియమిస్తూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు తల్లాడ పంచాయతీ శివారు నారాయణపురం కు చెందిన గొడుగునూరు లక్ష్మీ రెడ్డి మొదటి నుండి మట్టా రాగమై దాయనందుకు విధేయుడుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కూడా సన్నిహితంగా పనిచేశారు గతంలో డాక్టర్ దయానంద్ సత్తుపల్లి నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు లక్ష్మారెడ్డి ఆయనతో కలిసి పని చేశారు అలాగే వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గా మూడు సంవత్సరాలు పాటు పని చేశారు 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో దయానంద్ తో కలిసి ఎన్నికల్లో పనిచేశారు ఒక మాటలో చెప్పాలంటే దయానంతో కలిసి పనిచేయడం వల్లే మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో కీలకంగా మారారు గత రెండు నెలల నుండి కూడా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునూరి పేరు తెరపైకి వచ్చిన కాంగ్రెస్ లో ఏమైనా జరగవచ్చు అని ప్రచారం ఉన్న దయానంద్ తన విధేయతను గొడుగునూరికి కనపరచడంతో గొడుగునూరుకి పదవి వరించింది ఈ సందర్భంగా పలువురు లక్ష్మారెడ్డికి అభినందనలు తెలిపారు

**నమ్మకాన్ని వమ్ము చేయను గొడుగునూరు లక్ష్మీ రెడ్డి**

తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో నాయకులతో కలిసి పని చేస్తానని కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికైన లక్ష్మీ రెడ్డి తెలిపారు కాంగ్రెస్ అధ్యక్షుడిగా తన పేరును ప్రతిపాదించిన ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ కు మంత్రులు పొంగులేటి తుమ్మల భట్టి విక్రమార్కులకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ నాయకులు మెచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి మేర కృషి చేస్తానని గొడుగునూరి హామీ ఇచ్చారు.






## మణుగూరులో అగ్నిప్రమాదం: రూ.1.50 లక్షల నష్టం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1:
మణుగూరు మండల పరిధిలోని మణికంఠ నగర్ గ్రామంలో సోమవారం



ఘోర అగ్నిప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన రైతు మల్లీడి భాస్కర్ పశువుల షెడ్డు, దాని పక్కనే ఉన్న వరిగడ్డి వాము ప్రమాదవశాత్తు అగ్నికి పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో షెడ్డులో నిల్వ ఉంచిన దాదాపు 550 వరిగడ్డి కట్టలు పూర్తిగా కాలి బూడిదకాగా మంటల తీవ్రతకు రేకుల షెడ్డు సైతం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదం వల్ల సుమారు రూ. 1.50 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

## వీవోఏల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి

**మండల టిడిపి అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ**

కామేపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):
తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కామేపల్లి సెర్ప్ కార్యాలయం ఎదుట వీవోఏల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు టీడీపీ మద్దతు



ప్రకటించింది. టీడీపీ మండల అధ్యక్షుడు పుచ్చకాయల సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, సీనియర్ పార్టీ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ, వెంకటేష్ తదితరులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. గ్రామ దీపికలకు నెలకు రూ.26 వేల జీతంతో పాటు ఆరోగ్య బీమా కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, హెచ్ ఆర్ పాలసీ ని అమలు చేయాలని, అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని పుచ్చకాయల సత్యనారాయణ హెచ్చరించారు. ఈ నిరవధిక సమ్మెలో వివోఏల సంఘం మండల అధ్యక్షురాలు వెంపటి సుజాత, మండల ప్రధాన కార్యదర్శి మాలోత్ గోపి, కోశాధికారి పగడాల వీరారెడ్డి, గ్రామ దీపికలు పద్మ, నాగమణి, అజ్మీర మాన్ సింగ్, ఆనందరావు, మంగమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నా రు.

## కామేపల్లి తహశీల్దార్ సుధాకర్ బదిలీ

కామేపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):
కామేపల్లి తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ సాధారణ బదిలీల్లో భాగంగా బోనకల్లుకు బదిలీ అయ్యారు. ఇక్కడ రెండున్నరేళ్ల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఆయన ప్రజలకు, రైతులకు, విద్యార్థు లకు విశేష సేవలందించి మన్ననలు పొం దారు. సోమవారం విధుల నుంచి రిలీవ్ అయిన సుధాకర్ ను రెవెన్యూ అధికారు లు, సిబ్బంది, మండల ప్రజలు, ప్రజా ప్రతి నిధులు, గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. వారి సేవలను ప్రశంసించారు. కాగా తాసిల్దార్ సుధాకర్ స్థానంలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీనివాసరావును కామేపల్లి తాసిల్దార్ గా నియమితులయ్యారు. దీంతో మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

# రాధా ఆసుపత్రిలో ఒయాసిస్ ఫెర్టిలిటీ సేవలు ప్రారంభం

**- పిల్లలు లేని దంపతులకు భద్రాచలంలోనే అధునాతన వైద్యం**

**- ఒయాసిస్ ఫెర్టిలిటీ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఎంతోమంది దంపతుల జీవితాల్లో సంతాన సాఫల్యత ద్వారా ఆనందాన్ని నింపుతున్న ప్రముఖ వైద్య సంస్థ ఒయాసిస్ ఫెర్టిలిటీ ఇప్పుడు స్థానిక శ్రీరాధా హాస్పిటల్స్ తో కలిసిభద్రాచలం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటి వరకు నాణ్యమైన సంతాన లేమి చికిత్స కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిన ఇక్కడి దంపతులకు, ఇకపై భద్రాచలం లోని రాధా హాస్పిటల్ లోనే ఈ సేవలు సోమవారం నుండి అధికారికంగా ప్రారంభమయ్యాయి. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు సోమవారం ఉదయం ఒయాసిస్ ఫెర్టిలిటీ ప్రచార వాహనాన్ని లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



మాట్లాడుతూ... భద్రాచలం మరియు దాని పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, అధునాతన ఫెర్టిలిటీ సేవలు ఇకపై ఇక్కడే



లభించడం హర్షణీయమన్నారు. పిల్లలు లేని దంపతులు సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా, రాధా హాస్పిటల్ లో అందుబాటులోకి వచ్చిన ఈ ఆధునిక సదుపాయాలను, ప్రత్యేక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త అబ్రహం, రాధా హాస్పిటల్ నిర్వాహకులు డా. అలీనా శాంతి, రాజేష్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.




# అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

**- అధికారులను ఆదేశించిన ఐటీడీఏ పీవో**

భద్రాచలం ప్రభాతవార్త :



సుదూర ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో దరఖాస్తులు చేసుకొన్న గిరిజనులకు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో వివిధ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలలో పోడు భూముల పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు మరియు గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు కొరకు మరియు మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు, నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించుకోవడానికి డైలీ వేజ్ వర్కర్ గా అవకాశం కల్పించడం కొరకు, గురుకుల పాఠశాలల్లో సీట్లు ఇప్పించుట కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, తమ పొలాలలో బోర్లు తవ్వించుకోవడానికి అనుమతి కొరకు, గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, కొండరెడ్ల అధికారి గన్యా, ఏపీఓ పవర్ వేణు, ఏడిఎంహెచ్ఓ సైదులు, ఎల్ టి ఆర్ డి టి మనిధర్, డి ఎం జిసిసి సమ్మయ్య, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, జేడీఎం హరికృష్ణ, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్ ఇతర శాఖల సిబ్బంది మబ్బు ప్రసాద్, నరేందర్, వెంకటేశ్వర్లు, సుప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాని సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





పేదవాని సొంత ఇంటి కల నెరవర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం ఆయన గృహప్రవేశాలు చేశారు మండల పరిధిలోని నరసాపురం లచ్చిగూడెం నారాయణరావుపేట లక్ష్మీనగరం తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు నిర్వహించారు గృహప్రవేశాలకు వచ్చిన ఎమ్మెల్యేను లబ్ధిదారులు కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తానని తెలిపారు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేస్తుంటే లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చూస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ పలువురు అధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ.వో. కంది మహేష్‌కు ఘన వీడ్కోలు

**- సాకేతపురి వర్తక సంఘం ఆధ్వర్యంలో సత్కారం**

**- ఇల్లెందుకు బదిలీ సందర్భంగా శ్రీరామచంద్రుని చిత్రపటం బహూకరణ**

**సారపాక, ప్రభాతవార్త:** సారపాక గ్రామపంచాయతీ ఈ.వో.గా గత ఐదారు సంవత్సరాలుగా తనదైన శైలిలో ప్రజలకు, వర్తకులకు విశిష్ట సేవలందించిన కంది మహేష్ ఇల్లెందుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం సాకేతపురి వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. సారపాకలో జరిగిన కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు ఈ.వో. మహేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో చిరు సత్కారం చేసి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి చిత్రపటాన్ని జ్ఞాపికగా బహుకరించారు. మహేష్ ఈ.వో.గా ఉన్న సమయంలో గ్రామాభివృద్ధికి, వర్తకుల సమస్యల పరిష్కారానికి



ఎంతగానో కృషి చేశారు. ఎప్పుడు వెళ్లినా అందుబాటులో ఉండి సహకరించేవారు. ఆయన సేవలు సారపాక ప్రజలు ఎప్పటికీ మరవరు" అని వర్తక సంఘం నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.వి. సుబ్రహ్మణ్యం, సిలివేరు వీరాంజనేయులు, చిలివేరు శ్రీనివాస్, గోపి కిషోర్ బాబు, అందే శివశంకర్, సాకేతపురి వర్తక సంఘం లీగల్ అడ్వైజర్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు

**- లబ్ధిదారులలో ఆనందం**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ ప్రారంభోత్సవ వారోత్సవాలు బూర్గంపహాడ్ మండలంలో ఘనంగా జరిగాయి. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే అత్యధికంగా పినపాక నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న 4,500 ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా, మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తయిన 232 ఇళ్లకు ఆయా సర్పంచుల ఆధ్వర్యంలో సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు సోమవారం విజయవంతంగా నిర్వహించారు. నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ఇంటి కల నెరవేర్చినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, తహసీల్దార్ కె ఆర్ కె ప్రసాద్, హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల పరిషత్ సభ్యులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**- ఐటిడిఏ పి ఓ బి.రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త :

ఏజెన్సీ ఏరియాలలోని మండలాలు, గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న ఉద్యోగులకు, ఉపాధ్యా యులకు, ఏజెన్సీ ఏరియా ఆదివాసి గిరిజన కుటుంబాలకు, విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులకు, సిబ్బందికి, 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ ఏరియాలలో పనిచేయుచున్న ఉద్యోగులు, గిరిజన ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు అందరూ సంతోషంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొనాలని కోరుచూ అందరికీ మరి ఒకసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

# ప్రకాశ్ నగర్ బ్రిడ్జి వద్ద చెక్‌డ్యామ్ తొలగింపు

**- మున్నేరుకు మళ్లీ స్వేచ్ఛా ప్రవాహం**

**- చెక్‌డ్యామ్‌తో ముంచివున్న ముప్పు ను గతంలోనే హెచ్చరించిన "వార్త"**

**- వరద ముప్పుపై ఆలస్యంగా స్పందించిన అధికారులు**



**ఖమ్మం జూన్ 1, ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ బ్రిడ్జి సమీపంలో మున్నేరు నదిపై నిర్మించిన చెక్‌డ్యామ్‌ను అధికారులు భారీ యంత్రాల సహాయంతో తొలగించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా ఈ చెక్‌డ్యామ్ వల్ల ఏర్పడుతున్న సమస్యలపై ప్రజలు, సామాజిక సంస్థలు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చిన నేపథ్యంలో అధికారులు చివరకు చర్యలకు దిగడం విశేషం. ఇటీవల గత రెండేళ్లుగా కురిసిన భారీ వర్షాల సమయంలో మున్నేరు వరదలతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకోవడం, వందలాది ఇళ్లు నీట మునగడం, కోట్లాది రూపాయల ఆస్తి నష్టం సంభవించడం వంటి పరిణామాలు ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. మున్నేరు కు అడ్డుగా చెక్‌డ్యామ్ ను ఎత్తుగా నిర్మించడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వరద నీరు మున్నేరులోకి చేరింది. సాధారణంగా నది ప్రవాహం నిరాటంకంగా సాగాల్సి ఉండగా, ప్రకాష్ నగర్ బ్రిడ్జి సమీపంలోని చెక్‌డ్యామ్ వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. వరద నీరు బ్యాక్ వాటర్ గా ప్రవహించడంతోపాటు, వరద దాటికి బ్రిడ్జి కొట్టుకుపోయే ప్రమాదం వచ్చింది. ఫలితంగా వరద నీరు వెనక్కి తన్నబడుతూ బ్యాక్‌వాటర్ ప్రభావం ఏర్పడింది. ఈ ప్రభావంతో మున్నేరు పరివాహక ప్రాంతాల్లోని అనేక కాలనీలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. వరద నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గృహోపకరణాలు, వాహనాలు, వ్యాపార సంస్థలు, నిల్వ ఉంచిన సరుకులు దెబ్బతిన్నాయి. కొందరు కుటుంబాలు రోజుల తరబడి సహాయక శిబిరాల్లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు చెక్‌డ్యామ్ అవసరంపై కొత్త చర్చకు తెరలేపాయి.

## - బ్రిడ్జి భద్రతపై ఆందోళనలు

చెక్‌డ్యామ్ నిర్మాణం వల్ల కేవలం వరద నీటి నిల్వ మాత్రమే కాకుండా ప్రకాష్ నగర్ బ్రిడ్జి భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎగువ నుంచి భారీ వేగంతో వచ్చే వరద ప్రవాహం చెక్‌డ్యామ్ వద్ద అడ్డుపడటంతో నీటి ఒత్తిడి పెరిగి బ్రిడ్జి పునాదులపై ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరికలు వెలువడ్డాయి. గత వరదల సమయంలో బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో నీటి ఉధృతి తీవ్రంగా ఉండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఒకవేళ మరింత భారీ వరదలు వస్తే బ్రిడ్జి నిర్మాణ స్థిరత్వంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఇంజనీరింగ్ నిపుణులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చెక్‌డ్యామ్ తొలగింపు అనివార్యమైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## - ముందుగానే హెచ్చరించిన "వార్త"

ప్రకాశ్ నగర్ చెక్‌డ్యామ్ వల్ల కలిగే ప్రమాదాలపై గతంలోనే "చెక్‌డ్యామ్‌తో ముంచివున్న ముప్పు" అనే శీర్షికతో వార్త దినపత్రిక విశ్లేషణాత్మక కథనాన్ని ప్రచురించింది. చెక్‌డ్యామ్ కారణంగా వరదల సమయంలో బ్యాక్‌వాటర్ ప్రభావం పెరిగే అవకాశం ఉందని, బ్రిడ్జికి ప్రమాదం ఏర్పడవచ్చని ఆ కథనంలో వివరించింది. అయితే అప్పట్లో అధికారులు ఈ హెచ్చరికలను పెద్దగా పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వరదలు సంభవించి ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూసిన తర్వాత మాత్రమే అధికారులు స్పందించడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ముందుగానే చర్యలు తీసుకుని ఉంటే నష్టం కొంత మేర తగ్గేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఉదయం సమయంలో వరదలు రావడం వల్ల ప్రాణ నష్టం లేకుండా పోయింది. అదే రాత్రి సమయంలో నిద్రలో ఉండగా వరద నీరు చుట్టూ ముట్టి ఉంటే పెద్ద ఎత్తున మరణాలు సంభవించి ఉండేవని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

## - వర్షాకాలం ముందు అప్రమత్తమైన యంత్రాంగం..

ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చెక్‌డ్యామ్ తొలగింపు పనులు చేపట్టారు. భారీ యంత్రాలతో కాంక్రీట్ నిర్మాణాలను తొలగిస్తూ మున్నేరు ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న భాగాలను పూర్తిగా తొలగించే పనులు కొనసాగుతున్నాయి. ఈ చర్యలతో రానున్న వర్షాకాలంలో వరద నీరు నిరాటంకంగా ప్రవహించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. అలాగే బ్యాక్‌వాటర్ ప్రభావం కూడా గణనీయంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

## - ప్రజాప్రతినిధుల జోక్యం ఫలించిందా?

స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తమైన ఆందోళనలు, ప్రజాప్రతినిధుల ఒత్తిడి నేపథ్యంలోనే చెక్‌డ్యామ్ తొలగింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వరద బాధితులు పలుమార్లు అధికారులను కలిసి సమస్యను వివరించడంతో పాటు శాశ్వత పరిష్కారం కోరారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా రాజకీయ భేదాలు పక్కనపెట్టి ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారానికి కృషి చేయడం సానుకూల పరిణామంగా భావిస్తున్నారు.

## - ఇరిగేషన్ శాఖపై విమర్శలు

ఈ ఘటన నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నది ప్రవాహ లక్షణాలు, వరదల చరిత్ర, బ్రిడ్జి సమీప భౌగోళిక పరిస్థితులను పూర్తిగా అధ్యయనం చేయకుండా చెక్‌డ్యామ్ నిర్మించారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా ధనం వెచ్చించి నిర్మించిన చెక్‌డ్యామ్‌ను కొద్ది కాలానికే తొలగించాల్సి రావడం ప్రణాళికా లోపాలను సూచిస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టే ముందు సమగ్ర సాంకేతిక అధ్యయనాలు నిర్వహించాలని వారు సూచిస్తున్నారు.

## - భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు

మున్నేరు వరద సమస్యకు కేవలం చెక్‌డ్యామ్ తొలగింపు మాత్రమే పూర్తి పరిష్కారం కాదని నిపుణులు పేర్కొంటున్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల తొలగింపు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, వరద హెచ్చరిక వ్యవస్థ ఆధునీకరణ, నదీ ప్రవాహ మార్గాల సంరక్షణ వంటి చర్యలు కూడా అవసరమని సూచిస్తున్నారు. అదేవిధంగా నగర విస్తరణను దృష్టిలో ఉంచుకుని వరద ముంపు మ్యాపింగ్ నిర్వహించి ప్రమాద ప్రాంతాలను గుర్తించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. ప్రకాశ్ నగర్ బ్రిడ్జి వద్ద మున్నేరు చెక్‌డ్యామ్ తొలగింపు చర్య ఆలస్యంగా వచ్చినా సరైన నిర్ణయంగా ప్రజలు భావిస్తున్నారు. గత వరదలు ఇచ్చిన చేదు అనుభవాలు అధికార యంత్రాంగానికి ఒక పాఠంగా నిలిచాయి. రానున్న వర్షాకాలంలో ప్రజలకు మళ్లీ ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మున్నేరు సహజ ప్రవాహానికి అడ్డంకులు తొలగించి, వరద నిర్వహణలో శాస్త్రీయ విధానాలు అవలంబించినప్పుడే ఖమ్మం నగరాన్ని భవిష్యత్తు వరద ముప్పుల నుంచి రక్షి ంచగలమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# తరతరాలుగా ఉన్న ప్రభుత్వ రోడ్డు కబ్జా..

**- కబ్జా భూమికి పట్టా పాస్ బుక్ పొందిన మహమ్మద్ నగర్ కు చెందిన మహమ్మద్..**

**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు.....**

**- గ్రీన్ వెన్స్ లో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన రైతన్నలు...**



**చంద్రుగొండ ప్రభాతవార్త :** చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామపంచాయతీలో అడవులు, పంట పొలాలకు వెళ్లే రోడ్లను కబ్జా చేసే దానిలో మండలంలో మొదట స్థానంలో నిలిచారు... మొన్న తిప్పనపల్లి తండా నుండి అడవికి వెళ్లే రోడ్డు కు చుట్టూ ప్రక్కల ఉన్న రోడ్డుని కొందరు కబ్జా చేయగా అదే గ్రామపంచాయతీ తిప్పనపల్లి నుండి సీతయ్య గూడెం వెళ్లే ప్రభుత్వ తరతారాల నుండి ఉన్న రోడ్డును కబ్జా చేసిన ఘటన నిన్న వెలుగులోనికి వచ్చిన ఘటనపై సోమవారం కొందరు రైతులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఘటన సోమవారం మండలంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలంలో తిప్పనపల్లి గ్రామం నుండి పంట పొలాలకు అదేవిధంగా సీతయ్య గూడెం వెళ్లే అందుకు వెళ్లే ప్రభుత్వ రోడ్డు కొన్ని తరాలుగా ఉన్న రోడ్డు అటుగా వెళ్లే రైతులకు సీతయ్య గూడెం వెళ్లే ప్రజలకు ఎంతో సౌకర్యార్థంకంగా ఉండేది ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ రోడ్డు మరమ్మత్తులుగాను 1,80,000తో మరమ్మత్తులు చేయించినట్లు సమాచారం ఇకపోతే ఆ రోడ్డు కు ప్రక్కన మహ్మద్ నగర్ కు చెందిన ఓ వ్యక్తి భూమి ఉన్నది అతగాడు పథకం ప్రకారం ఆ రోడ్డును కబ్జా చేయాలన్న ఆలోచనకు అనుగుణంగా తనకు ఉన్న రెండు ఎకరాలన్నార నుండి మూడు ఎకరాలు ఉండగా ప్రభుత్వ రోడ్డుతో పాటు చుట్టు ప్రక్కల వారి భూమిని సైతం ఆక్రమించుకున్నట్లు చుట్టుప్రక్కల రైతులు కొందరు తెలిపారు దీంతో గ్రామ పెద్దలకు పలు రాజకీయ నాయకులకు చెప్పిన ప్రయోజనం లేకపోవడంతో సోమవారం జిల్లా కేంద్రంలో జరిగే గ్రీన్ వెన్స్ లో కలెక్టర్కు ఫిర్యాదు చెయ్యడంతో పాటు స్థానిక తాసిల్దార్ కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు దీంతో కబ్జాపై ప్రభాతవార్త ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా పైన రైతులు ఆరోపించిన విధంగానే రోడ్డుని కబ్జా చేసి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను కాల్చి జెసిపి డోజర్ల సాయంతో పెద్దపెద్ద చెట్లను సైతం తొలగించినట్లు ఆనవాళ్లు ఉన్నాయి కబ్జా చేసిన రోడ్డుపై అన్నదాతలు కూర్చొని నిరసన తెలిపారు పంట పొలాలకు వెళ్లకుండా రోడ్డు ని కబ్జా చేశారు అంటూ వెంటనే రోడ్డుని రైతులకు చూపాలని నిరసన వ్యక్తం చేసినారు ఫిర్యాదులు పేర్కొన్నట్లుగా కబ్జాదారునికి ఉన్నది రెండు ఎకరాల నుండి మూడు ఎకరాలు వారికి భూమి మాత్రమే ఉన్నట్లు తెలుపుచున్నారు ఆరు ఎకరాలకి పట్టా ఉన్నట్లు తెలుస్తుంది అసలు 6 ఎకరాల పట్టా ఎట్లా పొందినాడు అంటూ ఆరా తీయగా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోనికి వచ్చాయి గతంలో కబ్జాదారుడు తనయుడు 2018, 19 సంవత్సరాలలో గ్రామస్థాయిలో వీఆర్వో వ్యవస్థ ఉండగా వారికి సహాయకులుగా ఉంటూ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తిష్ట వేసి తాసిల్దారుని కట్టుకొని భూమి లేకపోయినా ఆరు ఏకరాల పై దొంగ పట్టాదారు పాస్ బుక్కునిపొందినట్లు కొందరు రైతులు బహిరంగంగానే , మరియు ఉన్నత అధికారులకు ఫిర్యాదు రూపంలో ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ రోడ్డును కబ్జా కొరలలో నుండి కాపాడాలని అదే విధంగా దొంగ పట్టా పాస్ బుక్ పొందిన పట్ట ను వెంటనే రద్దు చేయాలని అన్నదాతలు డిమాండ్ చేసినారు.

**- రోడ్డు మొత్తాన్ని కబ్జా చేసినాడు**

**- రైతు ..షేక్ కాసుమల్లి.... ..**

ఈ రోడ్డు తాతలు తరాల నుండి ఉన్న రోడ్డును మమ్మద్ నగర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకోవడంతో ఆ రోడ్డు గుండా వెళ్లే ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

ఆక్రమించుకున్న రోడ్డుని కాపాడి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని కోరినారు

**- ప్రభుత్వ భూమితో పాటు నా భూమిని ఆక్రమించుకున్నాడు రైతు..**

**- దారావత్ శంకర్..**

ప్రభుత్వ రోడ్డుతో పాటు ఆ రోడ్డుకి ఆనుకొని ఉన్న నా భూమిని సైతం ఆక్రమించుకున్నాడు అని తెలిపారు అదేమని అడిగితే నా భూమి ఇక్కడ వరకు ఉన్నది అంటూ బెదిరిస్తున్నాడు అసలు ఆయనకి ఇక్కడ ఉన్నది రెండున్నర ఎకరాలు మాత్రమే కానీ ఆరు ఎకరాలు పట్టా ఉంది అంటున్నాడు అధికారులు స్పందించి రోడ్డు ను సర్వే చేసి అసలు నిజాలు వెలుగులోనికి తీసుకురావాలని అన్నారు అదేవిధంగా దొంగ పట్టాను రద్దు చేయాలని కోరినారు

**- మా చేను కి వెళ్లే అందుకు దారి లేకుండా కబ్జా చేసినారు...**

**- మహిళ రైతు... ..ధారావత్ లక్షి ్మ..**

పంట పొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను సైతం కాల్చి ఇది నా భూమి అంటూ ఆక్రమించుకున్నారు అడిగిన మహిళ రైతుని అని కూడా చూడకుండా బెదిరిస్తున్నాడు మాకు దారి కావాలి పై చేనులోకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుంది కలెక్టర్ సారు కాస్త కరుణించి కబ్జాల నుండి మా రోడ్డుని కాపాడాలని అన్నారు

**- ఇదే విషయంపై స్థానిక తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ ని వివరణ కోరగా**

తిప్పనపల్లి గ్రామపంచాయతీ నుంచి కొందరు రైతులు ప్రభుత్వ రోడ్డు కబ్జా కు గురైనట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు నాతో పాటు జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఉందని అన్నారు ప్రభుత్వ రోడ్డు ని ఎవరైనా కబ్జా చేస్తే సహించేది లేదని అన్నారు మా సిబ్బందిని పంపించి పరిశీలించిన అనంతరం రోడ్డు కబ్జా గురైనట్లు తేలితే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం రోడ్డుని స్వాధీనపరచుకొని ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు ...

దొంగ పట్టా పాసుబుక్ పొందినట్లు వస్తున్న ఆరోపణలు మాకు ఎలాంటి సమాచారం లేదు అన్నారు గతంలో ఏం జరిగిందో నాకు తెలియదు నేను ఈ మధ్యకాలంలో మండలానికి రావడం. జరిగింది అంటూ వివరణ ఇచ్చారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి...

**- ఎఫ్‌డిసిడిఎం విజయ భారతి**

**సత్తుపల్లి జూన్1 ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం అటవీ అభివృద్ధి సంస్థ డివిజన్ పరిధిలోని డిఎం విజయభారతి ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం పర్యావరణం పరిరక్షణ భాగంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షి ంచండి, అడవులను పెంచండి, ప్లాస్టిక్ రైతు సమాజంగా తీర్చిదిద్దండని డిఎం విజయ భారతి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ గోపి ప్రసాద్, ఇన్చార్జి పీఎం నాగలక్షి ్మ ,డిప్యూటీ పీఎం స్వర్ణలత, డీపీఎం సుగుణ, ఏపీఎం శ్రీనివాసరావు, సిబ్బంది సర్పంచి ప్రజలు పాల్గొన్నారు.

## డిస్పెన్సరీని యధావిధిగా నడిపించాలి

**- సీఎంఓకి గుర్తింపు సంఘం ఎఐటియుసి వినతి**

**కొత్తగూడెం టౌన్, జూన్ 1 ప్రభాతవార్త:** రామవరం సింగరేణి డిస్పెన్సరీ మూసివేతను యాజమాన్యం తక్షణమే విరమించుకో వాలని, డిస్పెన్సరీని పునరుద్ధరించాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం సింగరేణి ప్రధాన వైద్యశాల ముఖ్యవైద్యాధికారి(సి ఎం ఓ)కిరణ్ రాజ్ కు ఎఐటియుసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మాట్లడుతూ రామవరం ప్రాంతంలో నివసిస్తున్న వందలాది మంది సింగరేణి కార్మికులు, మాజీ కార్మికులు, వారి కుటుంబాలతో పాటు కాంట్రాక్టు కార్మికులకు ఈ వైద్యశాల ఎంతో కాలంగా వైద్య సేవలు అందిస్తోందని, ఈ డిస్పెన్సరీలో కొత్త వైద్యుల నియామకం చేపట్టి,సరైన స్టాఫ్ నియమించి కార్మికులకు మందులు ఇచ్చేలా చూడాలని కోరారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగి పదవీ విరమణ పొందడంతో, కొత్తవారిని నియమించకుండా డిస్పెన్సరీకి ఏకంగా సీల్ చేయడం సరైంది కాదన్నారు. ఈ డిస్పెన్సరీని మూసివేయడం వల్ల స్థానిక కార్మిక కుటుంబాలు చిన్నపాటి వైద్య సేవలకు సైతం సుదూర ప్రాంతంలోని ప్రధాన వైద్యశాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వారికి ఆర్థికంగా, శారీరకంగా తీవ్ర భారంగా మారుతుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం వైద్యులను, సిబ్బందిని నియమించి



ఆస్పత్రిని రామవరం డిస్పెన్సరీనీ యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు,సానుకూలంగా స్పందించిన (సి ఎం ఓ) కిరణ్ రాజ్ డిస్పెన్సరీ భవనం పునర్నిర్మాణం చేసి త్వరితగతిన సమస్యను పరిష్కరించి రామవరం డిస్పెన్సరీ లో డాక్టర్ ను, స్టాఫ్ ను నియమించి పునరుద్ధించేల చేస్తామని హామీ ఇచ్చారు,కావున కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ రామవరం డిస్పెన్సరీ ఏరియా అధీనంలో ఉంది కాబట్టి డిస్పెన్సరీ భవనాన్ని పునర్నిర్మాణం చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్,కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి,సహాయ కార్యదర్శులు గట్టయ్య,రాము,వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు,పిట్ కార్యదర్శులు అనంతలక్ష్మి ,మధు కృష్ణ, కమల్,ఆఫీస్ బ్యారర్స్ నాగయ్య,కర్రు రమేష్,సీనియర్ నాయకులు మర్రి గోపి, లక్ష్మీ నారాయణ, మండల రాజేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిలో రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రధాన వేడుకలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం...
- ముఖ్య అతిథిగా సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి
- సినీ, టీవీ కళాకారులచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు
- విలేకరుల సమావేశంలో జీఎం పర్సనల్ కవిత నాయుడు

**కొత్తగూడెం, జూన్ 1 ప్రభాతవార్త:**




సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో జూన్ 2 వ తేదీన అత్యంత ఘనంగా జరిగే 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల వివరాలు, సంబురాలలో పాల్గొనే ప్రముఖ సినీ, టీవీ కళాకారుల ప్రదర్శనల గురించి తెలిపే గోడపత్రికను సోమవారం జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు ఆవిష్కరించారు. ఈ సంధర్భముగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో ఆమె మాట్లాడుతూ... 137 సంవత్సరాల ఘన చరిత్ర గల సింగరేణి సంస్థ జూన్ 2 వ తేదీన 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకముగా కోల్ బెల్ట్ లోని అన్ని ఏరియాలలో నిర్వస్తున్నామని అందులో భాగముగా కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు వైభవముగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ వేడుకలకు సింగరేణి సంస్థ సిఎండి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ముఖ్య అతిథి గా పాల్గొంటారని, ఈ వేడుకలలో ముందుగా ఉదయం 7.30 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయములో జాతీయ జెండా ఆవిష్కరించటం జరుగుతుంది అని, అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ప్రకాశం స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు నివాళులు అర్పించటం జరుగుతుంది అన్నారు. అనంతరం సింగరేణి సంస్థ సీఎండీ ఉదయం 9.15 నిమిషాలకు ప్రకాశం స్టేడియంలో పతాక ఆవిష్కరణ చేయడం జరుగుతుంది అని, తదుపరి ఎస్ పిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ సమర్పించే గౌరవ వందనం స్వీకరించి తమ అమూల్యమైన సందేశం ఇస్తారని, అనంతరం ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. సాయంత్రం 6 గంటలకు ప్రకాశం స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు నివాళులు అర్పించటం జరుగుతుంది అన్నారు.

**- సినీ, టీవీ కళాకారులచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు**

అదే విధముగా సాయంత్రం 7 గంటల నుండి ప్రకాశం స్టేడియం నందు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రీయ నృత్యకళాకారిణి సీతాప్రసాద్ బృందంచే క్లాసికల్ డాన్స్, ప్రముఖ సినీ గాయనీ గాయకులు సాయి చరణ్, సత్యభామ స్వాతి, నజీరుద్దీన్, రజని టీంచే గొప్ప సినీ మ్యూజికల్ నైట్, ఈటీవీ జబర్దస్త్ ఫేమ్ సద్దాం, బిందాస్ భాస్కర్, పులి టీమ్ చే అద్భుతమైన కామెడీ, ఈ కార్యక్రమాలలో ప్రముఖ సినీ బుల్లితెర యాంకర్ జోర్దార్ వెన్నెల పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని సింగరేణీయులు కొత్తగూడెం పట్టణ, పరిసరప్రాంత ప్రజలు తిలకించి విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జీఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, వెల్ఫేర్ పిఏ కె.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్,సేవా కొఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధికే ప్రాధాన్యం

**- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 1:**







తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన ప్రజాభీష్టం మేరకు కొనసాగుతుందని, అర్హులైన పేదలందరికీ సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజారంజక పాలన చేస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని అన్నారు. సోమవారం మండలంలోని పడమట నర్సాపురం, జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాలలో జరిగిన సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇందిరమ్మ గృహ ప్రవేశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు లబ్దిదారులు కుటుంబాలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారులతో కలిసి ముచ్చటించారు. వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, గృహ వినియోగదారులకు ఫ్రీ కరెంటు, సన్న బియ్యం, రైతు భరోసా, రుణమాఫీ, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు, రైతులకు నిరంతర విద్యుత్ తోపాటు పట్టణ పల్లె ప్రాంతాలలో అనేకరకాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజన సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. కాబట్టి ప్రజలందరూ ప్రజా ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు లక్ష్మి , కుమారి, బానోతు సుమలత, చంద్రబాబు, ఉప సర్పంచ్ ఆళ్ల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరామ్, హౌసింగ్ ఏఈ, కాంగ్రెస్ నాయకులు లేళ్ళ అప్పిరెడ్డి, దుద్దుకూరి మధుసూదనరావు, నున్న రంగారావు, చౌడం నరసింహారావు, మల్లెల నాగేశ్వరరావు, దుద్దుకూరు సుమంత్, ప్రియాంక, అల్లడి నరసింహారావు, ఆర్కే నాయుడు, బోడా భీమారావు, రాంకోటి, చిన్న రాజు, గోపాలరెడ్డి, మెంతుల కృష్ణ, నాగరాజు, హరీష్ తోపాటు వివిధ గ్రామపంచాయితీల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 1:** జూలూరుపాడు గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు పెండ్యాల విజయభాస్కర్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని సోమవారం అందుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన దారా రామనరసింహం ప్రోత్సాహంతో నాడు మహాసభలో సభ్యత్వం పొందిన విజయభాస్కర్ సంఘంలో కీలకంగా పని చేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం మండల స్థాయి బాధ్యత నుండి జిల్లా యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆయన సేవలందించారు. ఆ తర్వాత మండల ఆర్యవైశ్య మహాసభలో పలు కీలక పదవులు నిర్వహించారు. సుజాతనగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా,



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన వంతు బాధ్యతలు నిర్వర్తించారు. జిల్లాల విభజన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభకు తొలి కన్వీనర్‌గా, ప్రధాన కార్యదర్శిగా సేవలందించి, ప్రస్తుతం జిల్లా గౌరవాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీ నారాయణ కార్యవర్గంలో సభ్యుడిగా సంఘంలో మంచి పేరు సంపాదించారు.

# అభివృద్ధి పనులు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

## - నూతన కమిషనర్‌కు చైర్ పర్సన్ సూచన

**మధిర జూన్ 1 ప్రభాతవార్త :**

మధిర మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారంతోపాటు కొనసాగుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తయ్య పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కామినేని సుజాత నూతన కమిషనర్ను కోరారు. సోమవారం విధుల్లో చేరిన నూతన కమిషనర్ కే సామ్యూల్ బెనెడిక్ట్ ఇజ్రాయిల్ పాల్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపిన ఆమె నగర మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు కోట్లాది రూపాయల నిధులతో పట్టణ సుందరీకరణ మోడల్ నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి దిశగా డిప్యూటీ



సీఎం మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న కృషిని ఆమె వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులతో పాటు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై ప్రజల నుండి వస్తున్న విన్నపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ను కోరారు. అలాగే రానున్న వర్షాకాలం సీజన్ నేపథ్యంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రస్తుతం రాజమండ్రి నుండి వచ్చిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న పనులపై పర్యవేక్షణ కొనసాగించాలని పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ మున్సిపాలిటీలో జరిగే ప్రతి పనిపై దృష్టి సారించాలని చైర్పర్సన్ సుజాత కోరారు. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో తగు పాత్ర పోషిస్తానని చైర్ పర్సన్ కు తెలిపారు.




# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈ ఎన్ టి విభాగంలో ప్రత్యేక వైద్య పరికరాలు

**ఖమ్మం వైద్య విభాగం, జూన్ 1(ప్రభాతవార్త):**



ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈ ఎన్ టి విభాగంలో ప్రత్యేకమైన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని హాస్పిటల్ సూపరిడెంటెంట్ డాక్టర్ నరేందర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లోని ఈ ఎన్ టి విభాగానికి అత్యాధునిక బేరా (బ్రెయినిస్టమ్ ఏవోకేడ్ రెస్పాన్స్ ఆడియోమెటరీ ),ఓ ఏ ఈ (ఓతోఅకౌస్టిక్ ఏమిషన్స్ ఎనాలిజర్ ) మరియు ఆడియోమెటర్ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరికరాలను ముఖ్యంగా సదరం శిబిరాల నిర్వహణలో వినియోగించనున్నారు. వినికిడి లోపాలు, చెవులకు సంబంధించిన వైకల్యాలను ఖచ్చితంగా నిర్ధారించడానికి ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయి. దీని ద్వారా వికలాంగుల అంచనా, ధృవీకరణ మరియు పునరావాస సేవలు మరింత సమర్థవంతంగా అందించబడతాయి. ఈ ఆధునిక పరికరాల ద్వారా చిన్నారులు మరియు పెద్దలకు సమగ్ర వినికిడి పరీక్షలు నిర్వహించి, వినికిడి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం లభిస్తుంది. సదరం శిబిరాలకు హాజరయ్యే లబ్ధిదారులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయి.మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్ గారు, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వరరావు గారు, వైస్ ప్రిన్సిపల్ (అడ్మిన్)డిప్యూటీ మెడికల్ సూపరిడెంటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్ గారు, ఆర్థోపెడిక్ సర్జన్ డా. ఎల్. కిరణ్ కుమార్ , చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. బి. బాబు రత్నాకర్, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా. బి. రాంబాబుశ్రీ ఎం. సంతోష్తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త,జూన్ 01:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులు, ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విజయవంతంగా నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని నామ పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో సాగిన ఉద్యమాన్ని కేసీఆర్ ప్రజా ఉద్యమంగా మలిచి తెలంగాణ కలను సాకారం చేశారని అన్నారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లుకు అనుకూలంగా తొలి ఓటు వేసిన విషయాన్ని నామ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిన ఆ చారిత్రక ఘట్టంలో భాగస్వామి కావడం తన అదృష్టమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, అమరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తూ, కేసీఆర్ పాలనలో పదేళ్లలో సాధించిన సంక్షేమ, అభివృద్ధి విజయాలను ప్రజలకు చాటి చెబుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పల్లెల్లో, పట్టణాల్లో ఘనంగా నిర్వహించాలని నామ కోరారు.

# డాక్టర్ కళ్యాణికి ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1:**




భద్రాచలం నియోజకవర్గం చర్ల గ్రామానికి చెందిన ఎం. కళ్యాణి రేగా విష్ణు మెమోరియల్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో నల్గొండలో ఎంబీబీఎస్ విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా సోమవారం మణుగూరులో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పార్టీ మండల నాయకులతో కలిసి డాక్టర్ కళ్యాణిని శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క ప్రతిభావంతమైన విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నామని,నిరు పేద విద్యార్థిని రేగా విష్ణు మెమోరియల్ ఫౌండేషన్ సహాయంతో ఉన్నత శిఖరాలను అధిరోహించడం గర్వకారణమని అన్నారు. మారుమూల గ్రామం నుండి వచ్చి డాక్టర్‌గా నిలిచిన కళ్యాణి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. తమ కలని నిజం చేసినందుకు కళ్యాణి, ఆమె తండ్రి దుర్గారావు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు కుం లక్ష్మణ్, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, యాదగిరి గౌడ్, ముద్దంగుల కృష్ణ, అక్కి నరసింహారావు, వేర్పుల సురేష్, యదలపల్లి శారద, షేక్ కరిష్మా, జావిద్ పాషా, బుద్ధుల ప్రసాద్ రాజ్ కుమార్, సుతారి వెంకన్న, గద్దల సాంబశివరావు, జక్కం రంజిత్ కుమార్, ఆవుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న ఎఈఓ రమాదేవికి సన్మానం

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 01;**



ఆశ్వాపురం మండల లోని మొండికుంట క్లస్టర్ ఏఈఓ గా రైతులకు విశిష్ట సేవలందించిన రమాదేవి బదిలీపై వేరే మండలానికి వెళ్తున్న నేపథ్యంలో నెల్లిపాక పిఏసిఎస్ లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ తాతారావు మాట్లాడుతూ ఏఈఓ రమాదేవి ఆమె సేవా కాలంలో నిజాయితీగా క్రమశిక్షణతో విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసారని ఆమె సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎంఏఓ మహేష్ చంద్ర చటర్జీ,నెల్లిపాక పిఏసిఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి,సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 01:** మల్లెలమడుగు 1 అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ మచ్చా నరసింహారావు ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలు పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలో నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు అన్ని విధాలుగా సంరక్షణగా చూసుకునే అంగన్వాడి టీచర్స్ ప్రతిరోజు గుడ్డు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రెడ్డి అరుణ,పిల్లలు,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# అంధత్వాన్ని జయించి ప్రిన్సిపాల్‌గా పదోన్నతి

## - ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల

## ప్రిన్సిపాల్‌గా ఎస్. మల్లికకు ఘన సన్మానం

**ముదిగొండ ప్రభాతవార్త, జూన్ 1:**




పట్టుదల, కృషి ఉంటే ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా అధిగమించి విజయాలను సాధించవచ్చని ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. మల్లిక నిరూపించారు. ఇటీవల జరిగిన పదోన్నతుల్లో ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన ఆమెను ముదిగొండ ఎంపీడీవో విజయ ఘనంగా సన్మానించారు. పుట్టుకతో అంధురాలైనప్పటికీ బ్రెయిలీ లిపి ద్వారా విద్యను అభ్యసించిన మల్లిక ప్రభుత్వ ఉద్యోగంలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరి, తన కృషి, పట్టుదలతో ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రిన్సిపాల్ స్థాయికి చేరుకోవడం అందరికీ ఆదర్శప్రాయమని ఎంపీడీవో విజయ కొనియాడారు. ఆమె జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అర్హత కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నేలకొండపల్లి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలలో డాక్టరేట్ పొందిన అధ్యాపకులచే బోధన జరుగుతోందని, అత్యాధునిక ప్రయోగశాలలు, బాలురు మరియు బాలికలకు విడివిడిగా హాస్టల్ సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాంత విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముదిగొండ సర్పంచ్ ఉపేందర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో విజయను, ముదిగొండ సర్పంచ్ ఉపేందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరునోముల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లునూతన గృహప్రవేశం

**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో



ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం లో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి. గ్రామ సర్పంచ్ ఆనుమోలు చంద్రకళ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్

**బోనకల్, ప్రభాతవార్త:** మండల తాసిల్దారుగా సుధాకర్ ఆ యన



మహబూబాద్ జిల్లా నుండి ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండల తాసిల్దారుగా. సోమవారం ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఆయన ట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను క్షుణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలి

## - గ్రీవెన్సులో జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, జూన్ 1 ప్రభాతవార్త:**
ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, డి ఆర్ ఓ పద్మావతి తో కలసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

## - ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు...

చుంచుపల్లి మండలం రాందాస్ తండాకు చెందిన లక్ష్మీ మ్రబాయి తాను బీఎస్సీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశానని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉన్నందున ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన ప్రమీల తన భర్తతో కలిసి శారీరక దివ్యాంగులమని, సొంత ఇల్లు లేకపోవడంతో గృహలక్ష్మి మ్ర పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం పీడీ, హౌసింగ్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. చుంచుపల్లి మండలానికి చెందిన మాలోతు బద్రు తనకు సర్వే నంబర్ 118/1లో 2 ఎకరాల 20 గుంటల సాగుభూమి ఉన్నప్పటికీ, పట్టాదారు పాసుపుస్తకం 20 గుంటలకు మాత్రమే జారీ అయిందని, మిగిలిన 2 ఎకరాల భూమికి కూడా పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు. దీనిని



పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం చుంచుపల్లి తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన షేక్ గాలిబ్ సాహెబ్ తాను ఎం.ఏ. (తెలుగు), బి.ఎడ్. వరకు చదివానని, 75 శాతం అంగవైకల్యం కారణంగా కుటుంబ పోషణ భారంగా మారిందని, తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారికి ఎండార్స్ చేశారు. మణుగూరు మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన కంపేర్ల పాపయ్యకు మణుగూరు మండలం రామానుజవరం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 104లో 2 ఎకరాల 22 గుంటల భూమి ఉందని, సింగరేణి ఓసీ విస్తరణలో భాగంగా 1 ఎకరం 38 గుంటలకు మాత్రమే సర్వే నిర్వహించారని, మిగిలిన భూమిని సర్వే చేయకపోవడంతో జీవనాధారం కోల్పోతున్నానని పేర్కొంటూ మిగిలిన భూమిని కూడా సర్వే చేయాలని కోరారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్‌డీసీ ఎల్ఏ)కు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం పట్టణంలోని గణేష్ బస్తీ వాసులు తమ ప్రాంతంలో కోతుల బెడద అధికంగా ఉందని, చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలు తెరవక ముందే పాఠ్యపుస్తకాల పంపిణీ

**పాల్వంచ, జూన్ 1, ప్రభాతవార్త:**
నూతన విద్యా సంవత్సరం 202627 ప్రారంభానికి ముందుగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండేలా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. పాల్వంచ పట్టణ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన పాఠ్యపుస్తకాలను సోమవారం పాల్వంచలోని పుస్తకాల గోదాం నుంచి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) శ్రీరామ్మూర్తి పంపిణీ చేశారు. పాఠశాలలు ప్రారంభం కాకముందే జిల్లా గోదాం నుంచి పాఠ్యపుస్తకాలను పాల్వంచకు తరలించి, మండలంలోని పాఠశాలలకు అందజేయడం జరిగింది. పాల్వంచ మండల పరిధిలోని 75 మండల పరిషత్, జిల్లా పరిషత్, ఎయిడెడ్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) పాఠశాలలకు ఈ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర విద్యాశాఖ యూడైస్ వివరాల ప్రకారం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను ముందుగానే సిద్ధం చేసి పంపించిందన్నారు. జూన్ 12న



పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పాఠ్యసామగ్రి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్పొరేటర్ గోవాడ గుణచరిత్‌కు వనమా వెంకటేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు

**పాల్వంచ, జూన్ 1, ప్రభాతవార్త:**
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ కార్పొరేటర్ గోవాడ గుణచరిత్ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావును పాత పాల్వంచలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు వనమా రాఘవేందర్ను కూడా కలిసి వారి ఆశీస్సులు పొందారు. కార్పొరేటర్ గుణచరిత్‌ను శాలువాతో ఘనంగా సత్కరించిన వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవేందర్‌లు మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి రాజకీయాల్లో విశేషంగా రాణించాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో



ముత్యాల వీరభద్రరావు, బీఆర్ఎస్ పార్టీ పాత పాల్వంచ ఇంచార్జ్ ముత్యాల ప్రవీణ్, ముత్యాల రమణమూర్తి, బీఆర్ఎస్వీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్, గౌతం, వంశీ, సతీష్ హరి తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు అటవీ రేంజిలో బదిలీలు, బాధ్యతలు ఇన్చార్జి రేంజ్ అధికారిగా తేజస్వి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 1 :**
జూలూరుపాడు అటవీ రేంజ్ లో సాధారణ బదిలీల్లో భాగంగా పలువురు అధికారులు ఉద్యోగులకు బదిలీలు జరగగా, ఆ స్థానాల్లో కొత్త ఉద్యోగులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ రేంజ్ అధికారిగా పనిచేస్తున్న ప్రసాదరావు గూడూరు అటవీ రేంజ్ కు బదిలీ కాగా ఏడూళ్ళ బయ్యారంలో రేంజ్ అధికారిగా పనిచేస్తున్న తేజస్వి చంద్రుగొండకు బదిలీకాగా, జూలూరుపాడు రేంజర్ గా అదనకు బాధ్యతలు అప్పగించారు. వీరితోపాటు పాపకొల్లు సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న మల్లయ్య ములకలపల్లి ప్రాంతానికి బదిలీ కాగా ఆయన స్థానంలో తారాసింగ్ బాధ్యతలు స్వీకరించారు. వినోబానగర్ బీట్ ఆఫీసర్ రేఖ ఏడూళ్ల బయ్యారం జానంపేటకు, పాపకొల్లు బీట్ ఆఫీసర్ విజయలక్ష్మి చర్ల రేంజ్ వద్దిపేటకు, రాజారావుపేట బీట్ ఆఫీసర్ రహీం దుమ్ముగూడెం రేంజ్ పర్ణశాలకు, గుండెపుడి బీట్ ఆఫీసర్ కిషన్ కాచనపల్లి రేంజ్ కు బదిలీ అయ్యారు. వీరి స్థానాల్లో ఖాసిం, జోగేష్, నాగేష్, బాలాజీలు బీట్ ఆఫీసర్లుగా బాధ్యతలు స్వీకరించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# మిత్రుడి కుటుంబానికి భరోసాగా...

## - రూ.31 వేల ఆర్థిక సాయం



**రుద్రంపూర్, జూన్ 1 ప్రభాతవార్త:** వడదెబ్బతో మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు ఎన్. రజనీకాంత్ కుటుంబానికి ఆయన చిన్ననాటి మిత్రులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల రుద్రంపూర్ పంచాయతీలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న రజనీకాంత్ వడదెబ్బ కారణంగా మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. మిత్రుడి కుటుంబ పరిస్థితిని, ముఖ్యంగా చిన్నారి స్వప్న విద్యాభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 9 ఇంక్లైన్ ప్రాంతానికి చెందిన, చిన్ననాటి నుంచి కలిసి చదువుకున్న స్నేహితులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.31 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మొత్తాన్ని చిన్నారి చదువు కోసం బ్యాంకులో డిపాజిట్ చేయనున్నట్లు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడి జీవన పోరాటాన్ని గుర్తించి, కష్టకాలంలో అతని కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. మిత్రులు చూపిన ఈ సహకారం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోలపురి శివప్రసాద్, పావని, వినయ్ కుమార్, విద్యాసాగర్, కొలిపాక దివ్య, సొప్పరి క్రాంతి, సుధీర్, స్వరూప రాణి, కంచర్ల రాజు, శివ పాల్గొన్నారు.

# లబ్ధిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- ఆధార్ తప్పులు సరిచేసి, నిలిచిపోయిన బిల్లులను విడుదల చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు సేవలాల్ సేన వినతి

**కొత్తగూడెం టౌన్, జూన్ 1 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సాంకేతిక మరియు నిబంధనల సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా జిల్లాలో ఎందరో నిరుపేదలకు ఇండ్లు, పట్టాలు మంజూరయ్యాయని, అయితే క్షేత్రస్థాయిలో అధికారుల నిరక్ష య్లం మరియు కఠిన నిబంధనల వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో సిబ్బంది చేసిన తప్పుల వల్ల, ఒకరి పేరున మరొకరి ఆధార్ కార్డు నంబర్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. దీనివల్ల అసలైన లబ్ధిదారులకు అందాల్సిన నిధులు నిలిచిపోయి, వారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. అలాగే, అవగాహన లేక భవిష్యత్తు అవసరాల కోసం ప్రభుత్వం నిర్ణయించిన కొలతల కంటే కొద్దిగా ఎక్కువ స్లాబ్ విస్తీర్ణం పెంచుకున్న పేద కుటుంబాలకు అధికారులు బిల్లులు నిలిపివేయడం దారుణమన్నారు. పేద ప్రజలు బయట వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ ఇండ్లను నిర్మించుకున్నారని, ప్రస్తుతం బిల్లులు రాకపోవడంతో అప్పుల బాధ తాళలేక మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారు మానవతా దృక్పథంతో స్పందించి, గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆధార్ తప్పులను సరిచేయాలని కోరారు. అలాగే స్లాబ్ కొలతల నిబంధనలను కొంతమేర సడలించి, నిలిపివేసిన ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను తక్షణమే విడుదల చేసి బాధిత పేద కుటుంబాలను ఆదుకోవాలని సేవలాల్ సేన తరపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, సేవాలాల్ రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబోయినపల్లి వాసికి రసాయన శాస్త్రంలో డాక్టరేట్

**ఖమ్మం విద్యా విభాగం జూన్1, ప్రభాతవార్త:**



ఎర్రబోయినపల్లి నివాసి దొడ్డపునేని భాస్కరరావు నాగమ్మ దంపతుల, కుమారుడు దొడ్డపునేని కోటేశ్వరరావు కు అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ లభించినది. ప్రొఫెసర్ కె. ప్రమీల, రసాయన శాస్త్ర విభాగాధిపతి, అంబేద్కర్ విశ్వవిద్యాలయం డాక్టర్ జి. శ్రీదేవి, ప్రెసిడెంట్, ధ్రువతార ఫైన్ కెమికల్స్ లిమిటెడ్, హైదరాబాద్ సంయుక్త పర్యవేక్షణలో "ఎన్‌హెటిరోసైక్లిక్ సమ్మేళనాల సంశ్లేషణం, నిర్ధారణ, క్వాంటం రసాయన గణనలు, ఇన్సిలికో, ఇన్విటిరో పద్ధతులలో ఔషధ గుణాల విశ్లేషణ నైట్రోజన్ మిళిత నానో పదార్థాల సంశ్లేషణం ఇంకా వాటి అనువర్తనాలు" అను అంశంపై సుదీర్ఘ పరిశోధనలతో సిద్ధాంత పత్రాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించి మే 23న అనుమతి పొందటంతో డాక్టరేట్ డిగ్రీని ప్రకటించడం జరిగింది. ఈ పరిశోధనలో ప్రధానంగా పైరజోలొక్వినోలిన్, పిరిమిడో పిరిడో కినోలిన్, బెంజాడయాజఫీనో క్వినోలిన్ మరియు ఇమెడజోలో పిరిమిడో క్వినోలిన్ ఉత్పన్నాల సంశ్లేషణం, మాలిక్యులర్ డాకింగ్, మాలిక్యులర్ డైనమిక్స్ మాలిక్యులర్ మెకానిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో క్యాన్సర్ నిరోధకత సామర్థ్యం విశ్లేషణ ఎన్ హెటిరోసైక్లిక్ సమ్మేళనాలతో నానో సమ్మేళనాల తయారీ వాటితో పరిశ్రమల నుండి వెలువడు కలుషిత నీటిలోని వివిధ రకాల రంజనాల విఘటనంతో నీటిని శుద్ధి చేయడం వంటి అంశాలపై లోతైన పరిశోధన చేశారు. ఈ సిద్ధాంత పత్రాన్ని సమర్పించి ప్రముఖులచే మన్ననలను పొందడం జరిగినది. డాక్టర్ కోటేశ్వరరావు ఇప్పటికే విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రం విభాగంలో సహాయ ఆచార్యుడుగా సేవలను అందిస్తున్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గంటా చక్రపాణి, అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్ప చక్రపాణి, పరిశోధన పర్యవేక్షకులు ప్రొఫెసర్ కె. ప్రమీల, డాక్టర్ జి. శ్రీదేవి ఇతర విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, డీన్లు, తోటి అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.



# ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన గీతాంజలి విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 1, ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస నగర్ లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు పి. నవదీప్ , యం .యశశ్వీత, యు .వేదశ్రీ లు ఆర్ జి యు కె టి ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు తెలిపారు.పి. నవదీప్, యం .యశశ్వీత లు బాసర ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించారని, యు. వేదశ్రీ మహబూబ్ నగర్ ట్రిపుల్ ఐటి లో సీటు సాధించారని తెలియచేశారు. వీరికి ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బిటెక్ ప్రోగ్రాం లో సీట్లు లభించాయని పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు తెలియజేశారు.పి .నవదీప్ 10 వ తరగతిలో 591 మార్కులు, యం. యశశ్వీత 591 మార్కులు, యు. వేదశ్రీ 588 మార్కులు సాధించారు. ఈ మార్కుల ప్రాతిపదికగా వీరికి ట్రిపుల్ ఐటి లో సీట్లు లభించాయి. ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన పి. నవదీప్, యం .యశశ్వీత యు.వేదశ్రీ లను పాఠశాల డైరెక్టర్లు టి. పద్మ , టి. అరుణ్, ఉపాధ్యాయులు , విద్యార్థులు అభినందించారు.


P.NAVADEEP


U.VEDA SRI


M.YASHASWITHA

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో విద్యార్థులకు ర్యాంకులు

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 1 ప్రభాతవార్త:**

జేఈఈ అడ్వాన్స్ డ్2026 ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఇ. హర్షిత్1674, ఏ.శిశిర్ సాయి1693, వి.ఎస్.ఎస్ లక్ష్మి ౖ3636 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు.రిజర్వేషన్ కేటగిరి విభాగంలో బి.కార్తీక్ 225,వి.ఎస్.ఎస్. లక్ష్మి ౖ427,బి. ముఖేష్ సింగ్494, టి.సంతోష్ కుమార్784,ఎ.చరణ్841, బి. దినేష్ 843,ఎల్. జాహ్నవి1163,ఆర్. మానస్విని1213,బి.చరణ్1374,టి. భువనసాయి1395,టి. రామ్ చరణ్ తేజ1487, బి. పవిత్ర1515 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు . ఈ


విజయోత్సవ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ,ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పన్విక్‌కు ఇండియా 147వ ర్యాంకు

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 1 ప్రభాతవార్త:**



2026 ఐఐటీ లలో సీట్ల కొసం జరిగిన జే ఈ ఈ అడ్వాన్స్డ్ పరీక్ష లో ఖమ్మం నగరానికి చెందిన విద్యార్థి కిలారు పన్విక్ చౌదరి జనరల్ కేటగిరీ లో అల్ ఇండియా 147 వ ర్యాంకు, సాధించాడు. జే ఈ ఈ మెయిన్స్ లోనూ ఆల్ ఇండియా 1251, టీజీ ఎప్ సెట్ లో 14 వ ర్యాంక్ సాధించాడు. తల్లీ స్వాతి ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి , తండ్రి నాగేశ్వరరావు ప్రైవేట్ ఉద్యోగిగా ఖమ్మంలో పని చేస్తున్నారు .కిలారు పన్విక్ ఎల్ కె జి నుంచి 5 వ తరగతి వరకు ఖమ్మంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల లో చదివాడు. ఇంటర్మీడియట్ హైదరాబాద్ లో చదివారు.భవిష్యత్తులో కంప్యూటర్ ఇంజనీర్ గా పెద్ద కంపెనీ లో ఉద్యోగం సాధించడమే తన లక్ష ్యం అని చెప్పారు.ఈ సందర్భంగా పన్విక్ కి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అభినందించి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి ఆకాంక్షి ంచారు.స్మార్ట్ కిడ్జ్ ఒత్తిడిలేని విద్యా విధానంతోనే చిన్నారులు అనేక విజయాలు సాధిస్తున్నారని

## భద్రగిరి మార్ట్‌లో అందుబాటులోకి వచ్చిన విద్యా సామాగ్రి

**- ఐటిడిఏ పిఓ బి.రాహుల్**



**భద్రాచలం ప్రభాతవార్త:** పాఠశాల విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల నోట్ బుక్స్, ఇతర విద్యా సామాగ్రిని భద్రాచలంలోని ఖిభద్రగిరి మార్ట్ఖి లో సరసమైన ధరలకే అందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్ట్‌లో కేవలం నోట్ బుక్స్ మాత్రమే కాకుండా, విద్యార్థులకు అవసరమైన జామెట్రీ బాక్సులు, స్కూల్ బ్యాగులు సహా అన్ని రకాల పాఠశాల వస్తువులు అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ మార్కెట్‌తో పోలిస్తే ఇక్కడ చాలా తక్కువ ధరలకే నాణ్యమైన మెటీరియల్ లభిస్తుందని వెల్లడించారు. పట్టణంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని గమనించి, భద్రగిరి మార్ట్‌లో వస్తువులను కొనుగోలు చేయాలని ఆయన కోరారు. తద్వారా తక్కువ ధరలకే సామాగ్రిని పొందడమే కాకుండా, భద్రగిరి మార్ట్ అభివృద్ధికి సైతం సహకరించాలని పీఓ బి. రాహుల్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.




# సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా సుబ్బారెడ్డి...

**- ఐదు మండలాల అధ్యక్షు లను నియమించిన టిపిసిసి అధ్యక్షుడు....**

**సత్తుపల్లి జూన్ 1 ప్రభాతవార్త:**



సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను, వీరితోపాటు సత్తుపల్లి, కల్లూరు, మున్సిపాలిటీలోని పట్టణ అధ్యక్షులను నియమిస్తూ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బూతులెవల్ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడానికి ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ, ఏఐసీసీ యువ నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ సూచనల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ సంయుక్తంగా సత్తుపల్లి నియోజకవర్గానికి నూతన మండల పార్టీ అధ్యక్షులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలో ఐదు మండలాలకు గాను ఏంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాతవారు అయినా కాసర చంద్రశేఖర్ రెడ్డి కొనసాగుతుండగా, మిగతా నాలుగు మండలాలకు చెందిన మండల అధ్యక్షులు కొత్త వారికి మండల అధ్యక్ష బాధ్యతలను అధిష్టానం అప్పజెప్పింది. సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఏంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా కాసర చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా పండి వెంకటేశ్వరరావు, కల్లూరు మండల పార్టీ అధ్యక్షులుగా పోట్రు అర్జున్ రావు, తల్లాడ మండల పార్టీ అధ్యక్షుడుగా గొడుగునూరి లక్ష్మీ ౖ రెడ్డి లను అధిష్టానం నియమిస్తూ ఆదేశాలు ఇచ్చారు. వీరితోపాటు సత్తుపల్లి పట్టణ అధ్యక్షులుగా గాదె చెన్నారావు, కల్లూరు పట్టణ అధ్యక్షులుగా షేక్ ఉస్మాన్ కు బాధ్యతలు ఇస్తూ అధిష్టానం నియామక ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది.

**- పిన్నవయసులో మండల కాంగ్రెస్ పగ్గాలు...**

సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ అధిష్టానం నియమించిన వారిలో పిన్నవయసు కలిగిన భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు అత్యంత సన్నిహితులు కావటం విశేషం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే దంపతుల సహకారంతోమండలంలోని స్వగ్రామమైన రేజర్లలో దాదాపు పది కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో తన మాతృమూర్తి భీమిరెడ్డి అరుణ సర్పంచి తోపాటు పాలకవర్గాన్ని కైవసం చేసుకొని గ్రామంలోని మంచి యువ కాంగ్రెస్ నాయకుడిగా అన్ని వర్గాల ప్రజల నుంచి భీమిరెడ్డి సుబ్బారెడ్డి పేరు తెచ్చుకున్నాడు. గత నెల 30వ తేదీన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని పగ్గాలు చేపట్టనున్న భీమిరెడ్డి సుబ్బారెడ్డి అని కథనాన్ని వార్త పత్రికలో ప్రచురించడం జరిగింది .నేడు ఆ వార్త కథనాన్ని కాంగ్రెస్ అధిష్టానం నిజం చేయటం పట్ల ఆ పార్టీ వర్గాల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




## ఐకెపి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- సిపిఐ మండల కార్యదర్శి తోగటి కుమార్**



**పినపాక, ప్రభాతవార్త, జూన్ 01:**

వివోఏ ఐకెపి కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తోగటి కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గఐకెపి కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న వివోఏ ఐకెపి కార్మికుల శిబిరాన్ని సిపిఐ నాయకులు సోమవారం సందర్శించి దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గడ్డ మనోహరా చారి పత్తిపాటి నాగేశ్వరావు హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఐకెపి వివోఏలుగా గ్రామాలలో ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్నారని గత ప్రభుత్వం ఇచ్చినటువంటి జీతాలు సరిపోవడం లేదని ఆందోళన చేసినప్పుడు ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వీరికి కనీస వేతనం 20వేల రూపాయలు పెంచుతామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీలు అమలు చేయలేని సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళన న్యాయమైనదని వీరికి కనీసం వేతనం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ కల్పించాలని తదితర డిమాండ్స్ ను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి గౌరవ వేతనం ఎటు సరిపోవడం లేదని నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని ఇల్లు గడిచే పరిస్థితి సామాన్య కుటుంబాలకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు సిపిఐ ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పద్మనాభ రాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కప్ప వెంకటేశ్వర్లు, మన్యం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఓ తేజస్విని బదిలీ

**పినపాక, ప్రభాతవార్త, జూన్ 1:**



ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ)గా విధులు నిర్వహిస్తున్న తేజస్విని బదిలీ అయ్యారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రేంజ్ నుంచి చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా నియమిస్తూ అటవీశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తేజస్విని తన సేవాకాలంలో అటవీ సంరక్షణ, అక్రమ కలప రవాణా నియంత్రణ, వన్యప్రాణుల పరిరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాల అమలులో చురుకైన పాత్ర పోషించారు. స్థానిక ప్రజలతో సమన్వయం సాధిస్తూ అటవీ సంపద పరిరక్షణకు కృషి చేసిన అధికారిగా మంచి గుర్తింపు పొందారు.

## రైతులు భూసారాన్ని నాశనం చేయొద్దు

**- పంట అవశేషాలను దగ్ధం చేయొద్దు: ఏడిఏ తాతారావు**

**- నెల్లిపాక సొసైటీలో జీలుగు విత్తనాల పంపిణీ**



**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 01:**

రైతులు పంట అవశేషాల్ని దగ్ధం చేసి భూ సారాన్ని నాశనం చేయొద్దని వ్యవసాయ శాఖ సహాయ డైరెక్టర్ తాతారావు రైతులకు విజ్ఞప్తి చేశారు. నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు జీలుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట అవశేషాలు కాల్చడం వల్ల పర్యావరణం కలుషితం కావడమే కాకుండా భూసారం దెబ్బతింటుందని, తీవ్రమైన అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. రైతులు భూసారాన్ని దెబ్బ తీసే పనులు చేయవద్దని తెలిపారు. అలాగే రైతులకు విశ్వవిద్యాలయాలు సూచించిన వరి వంగడాల గురించి, పచ్చిరొట్ట పంటల వల్ల కలిగే లాభాలు, భద్రగిరి మార్కులో సేంద్రీయ ఉత్పత్తుల విక్రయం గురించి వివరించారు. హాజరైన రైతుల ఎఫ్ఆర్ పెండెన్సీ పై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మహేష్ చంద్ర చటర్జీ, పిఎసిఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, సంఘ సీఈవో వెంకట్, ఏఈఓ లు కే. రమేష్, డి రమాదేవి పాల్గొన్నారు.

## వెంటనే ఉద్యమకారులను గుర్తించాలి

**- సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1:**



ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుర్తించాలని, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి, మాజీ విద్యార్థి జేఏసీ కన్వీనర్ దుర్గాల సుధాకర్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి ఇన్నేళ్లవుతున్నా గత ప్రభుత్వం అమరుల కుటుంబాలను గుర్తించడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నీళ్లు, నిధులు, నియామకాలను అమలు చేయాలని, ఉద్యమకారులకు వయోపరిమితి సడలింపుతో పాటు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. అర్హులకు రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ, మండలం కార్యదర్శి జక్కుల రాజబాబు, ఎస్కే సర్వర్, రాయల బిక్షం, గద్దం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**- పినపాక ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1:**

మహిళల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం మహిళల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక బలోపేతం, శిక్షణ, రుణ సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని 633 స్వయం సహాయక సంఘాల్లోని 6,313 మంది సభ్యులతో పాటు మొత్తం 8,160 మంది మహిళలకు ఈ చీరలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో సాగుతున్న మహిళా సాధికారత కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, అధికారులు, మెప్మా సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థిని హర్షిణీ ని అభినందించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1:**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, 600 మార్కులకు గాను 552 మార్కులు సాధించిన గిరిజన విద్యార్థిని కొమరం హర్షిణిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు. పినపాక మండలం, పొట్లపల్లి పంచాయతీ ఎల్లాపురం గ్రామానికి చెందిన కొమరం నరసింహారావు, స్వప్న దంపతుల కుమార్తె హర్షిణి ములుగు జిల్లా తాడ్వాయిలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదివి టెన్త్ లో 552మార్కులు సాధించింది. దీంతో హర్షిణి తన కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోపాయంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని శాలువాతో సత్కరించి ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలువాలని ఆయన అన్నారు. తమ కుమార్తెను ఆశీర్వదించినందుకు హర్షిణి తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ రమేష్‌కు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఎం. శ్రీరమేష్ జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ మాట్లాడుతూ శ్రీరమేష్ అంకిత భావం, నిబద్ధత, పట్టుదల తో పని చేసే వ్యక్తని మున్ముందు మరిన్ని పదోన్నతులు పొంది కంపెనీ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరావు, జాయింట్ సెక్రటరీ పుల్లారావు, పిట్ సెక్రెటరీలు బి రవికుమార్, ఎస్ కుమారస్వామి, ఈసం శ్రీనివాస్, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

**మణుగూరు, ప్రభాతవార్త,, జూన్ 1:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ, వృత్తి నైపుణ్యం చాటిన ముగ్గురిని ఉత్తమ ఉద్యోగులు, అధికారులుగా ఎంపిక చేసినట్లు ఏరియా ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ఏరియా ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా ఆర్. శ్రీనివాస్ (ఏరియా ఇంజనీర్, మణుగూరు ఏరియా), ఉత్తమ ఉద్యోగిగా గౌరారం నరసింహులు(కన్వేయర్ ఆపరేటర్, కెసిహెచ్ పీ ), స్పెషల్ అవార్డు (ఉత్తమ ఉద్యోగి)గా ఎం. వెంకట రమణ (డివైఎస్ఈ, ఈ అండ్ఎం), పికెఒసి2, లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల (జూన్ 2) సందర్భంగా ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఆర్. శ్రీనివాస్‌ను కొత్తగూడెం కార్పొరేట్ ఆఫీస్‌లో జరిగే సెంట్రల్ ఫంక్షన్‌లో సన్మానించనున్నారు. అలాగే గౌరారం నరసింహులు, ఎం. వెంకట రమణలను మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో జరిగే వేడుకల్లో జీఎం చేతుల మీదుగా ఘనంగా సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు.

# అమరజీవి జోగ నర్సయ్యకు ఘన నివాళి

**- స్మారక స్థూపం ఆవిష్కరించిన పోతినేని సుదర్శన్**

**- పతాకావిష్కరణ చేసిన మల్లు లక్ష్మి**

గుండాల, జూన్ 1 ప్రభాతవార్త :





ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన జోగ నర్సయ్య కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ,మల్లు లక్షి ్మ, నున్నా నాగేశ్వరరావులు సోమవారం ఘన నివాళి అర్పించారు. మండలంలో ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధిలోని తూరుబాక గ్రామంలో అమరజీవి జోగ నర్సయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా స్మారక స్థూపావిష్కరణ కార్యక్రమం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. జోగ నర్సయ్య స్మారక స్థూపాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్షి ్మ సిపిఎం జెండా ఆవిష్కరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, బండి రమేష్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోలెం గోపి అద్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ జోగ నర్సయ్య చిన్ననాటి నుంచే విప్లవ భావాలు పుణికి పుచ్చుకుని చివరి శ్వాస వరకు ఎర్రజెండా వదలని గొప్ప నాయకుడన్నారు. ఆయన మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటన్నారు. మార్క్సిజం,లెనినిజం ఆశయాల సాధనకు జీవితాంతం కృషి చేసిన మహానాయకుడన్నారు. గుండాల మండలంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి ప్రజలందరి మన్ననలు పొందాడని కొనియాడారు. ఆదివాసీ విద్యార్థులకు సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ కోసం, ఓపెన్ కాస్టును వ్యతిరేకిస్తు,పోడు భూముల పట్టాల కోసం,ప్రజల సమస్యలపై అఖిలపక్ష పార్టీలతో కలిసి అనేక పోరాటాలు చేశాడన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్షి ్మ మాట్లాడుతూ జోగ నర్సయ్య పోరాటాలు, త్యాగం స్మారక స్థూపంలో చూసుకుని నర్సన్నను స్మరించుకుందామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పేదప్రజల సమస్యలు ఉన్నంత కాలం ఎర్ర జెండా ఉంటుందని ,సిపిఎం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గుండాల మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. మండలంలో మొక్కజొన్న రైతులు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్యం కొనుగోలులో వైఫల్యం చెందాయని విమర్శించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, బండి రమేష్ లు మాట్లాడుతూ మండలంలో సిపిఎం బలోపేతం కోసం పోరాడటమే జోగ నర్సయ్యకిచ్చే ఘన నివాళి అన్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ సిపిఎం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బి.మదు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్,మండల నాయకులు తోలెం గోపి, భూపాల్,ఊకే వెంకటేశ్వర్లు ప్రసంగించారు. అదేవిదంగా బిఆర్ఎస్ మండల కార్యదర్శి గడ్డం వీరన్న,మాస్ లైన్ మండల నాయకులు పూనెం మంగయ్య,తుడుందెబ్బ నాయకులు కొడెం వెంకటేశ్వర్లు,పూనెం శ్రీనివాస్, న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కోరం సీతారాములు,గడ్డం లాలయ్య,ముత్తాపురం సర్పంచ్ కల్తీ రాధ,ఈసం పాపారావు లు పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి, అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఏ నబి,నిమ్మల వెంకన్న,కొండబోయిన వెంకటేశ్వర్లు,యాసా నరేష్,సత్రపల్లి సాంబశివరావు,గద్దల శ్రీనివాస్, బత్తుల వెంకటేశ్వర్లు,గోవర్ధన్,కొమరం కాంతారావు, శంకరన్న, నాగన్న,సాగరన్న,ఊకే వెంకటేశ్వర్లు,తోలెం గోపి, భూపాల్,పాయం సారమ్మ, వజ్జ సుశీల,సుల్తానా, బొమ్మల కనకరాజు,దుగ్గి రామ్మూర్తి,జోగ రాజేష్,కల్తీ శేఖర్,కల్తీ సమ్మయ్య,వాగబోయిన నర్సింహారావు,ఎరెం రామకృష్ణ,గడ్డం క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మే నెలలో 63 శాతం బొగ్గు ఉత్పత్తి

ఇల్లందు అర్బన్, జూన్ 1, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మే నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జీఎం కృష్ణయ్య వెల్లడించారు. మే 2026 నెలకు నిర్దేశించిన 2.60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 1.63 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 63 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. అలాగే 0.86 లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం ద్వారా, 1.06 లక్షల టన్నుల బొగ్గును ఆర్సీహెచ్పీ ద్వారా బట్వాడా చేయగా, మొత్తం 1.92 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష ్యం 5.20 లక్షల టన్నులకు గాను ఇప్పటివరకు 3.62 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 70 శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని తెలిపారు. రక్షణ ప్రమాణాలను పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి పెంపునకు కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, యూనియన్ నాయకులు, ఉద్యోగులను జీఎం కృష్ణయ్య ప్రత్యేకంగా అభినందించారు.

## సింగరేణి నీటి సౌకర్యం కల్పించాలని వినతి

ఇల్లందు అర్బన్, జూన్ 1, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు మసీద్ లైన్, రామాలయం వెనుక లైన్ కు మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంచినీటిని సరఫరా చేయాలని సింగరేణి 24 ఏరియా సివిల్ సూపర్వైజర్ మహేష్ కు సోమవారం 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ వినతి పత్రం అందజేశారు. 22వ వార్డు మస్జిదు లైన్, రామాలయం వెనుక లైన్ కు మంచినీరు రాక సుమారుగా ఐదు రోజులు కావస్తుందని తెలిపారు. వేసవికాలం కావడంతో మంచినీరు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి అధికారులు స్పందించి మంచినీటిని సరఫరా చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి జూన్ 1 ప్రభాతవార్త:



టేకులపల్లి మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశాలలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వస్తాయని లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని దంపతులకు శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్ మండల అధ్యక్షులు శ్యామ్ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ జిల్లా కార్యదర్శి కాలే ప్రసాద్ హౌసింగ్ ఏఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృషితో నాస్తి దుర్భిక్షం

**- జాతీయ స్థాయిలో మెరిసిన ఆదివాసీ ఆణిముత్యం**

**- జేఈఈ అడ్వాన్స్డ్2026లో మోకాళ్ల శరత్ చంద్ర ఘన విజయం**

**- జాతీయ స్థాయిలో ప్రతిభా పతాకం**

**- ఆదివాసీ యువతకు స్ఫూర్తిగా నిలిచిన శరత్ చంద్ర**

**- తల్లిదండ్రుల మార్గదర్శకత్వమే విజయ రహస్యం**

**- పట్టుదల, క్రమశిక్షణతో అగ్రస్థానానికి చేరుకున్న కోయ బిడ్డ**

ఇల్లందు, జూన్ 1, ప్రభాతవార్త:

ఇల్లందు మండలం సుభాష్నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొమురంభీమ్ కాలనీకి చెందిన ఆదివాసీ విద్యార్థి మోకాళ్ల శరత్ చంద్ర జేఈఈ అడ్వాన్స్డ్2026లో అద్భుత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాడు. అతను ఆల్ ఇండియా ర్యాంక్ (ఏఐఆర్) 382 సాధించగా, ఎస్టీ కేటగిరీలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. లక్ష్యం స్పష్టంగా ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించి విజయాన్ని అందుకోవచ్చని శరత్ చంద్ర నిరూపించాడు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమతో దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతుల సరసన నిలిచి ఆదివాసీ సమాజానికి గర్వకారణంగా మారాడు.

**- గణితం పై మక్కువతో... మేధస్సులో ఘనాపాటి**

చిన్ననాటి నుంచే గణితశాస్త్రంపై ప్రత్యేక ఆసక్తి చూపిన శరత్ చంద్ర ప్రతిభను అతని తల్లిదండ్రులు గుర్తించి సరైన దిశానిర్దేశం అందించారు. ప్రణాళికాబద్ధమైన చదువు, కఠోర శ్రమతో అతను ఈ విజయాన్ని సాధించాడు. సరైన అవకాశాలు, మార్గదర్శకత్వం లభిస్తే ఆదివాసీ విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించగలరని అతని విజయం చాటిచెబుతోంది.

**- అమ్మానాన్నలే తొలి గురువులు**

శరత్ చంద్ర విజయానికి అతని తల్లిదండ్రులు మోకాళ్ల మోహన్రావు, పాయం స్వరూప బలమైన పునాదిగా నిలిచారు. ఉపాధ్యాయులైన ఈ దంపతులు విద్యా సేవతో పాటు సామాజిక సేవలోనూ ముందుంటూ అనేక మంది నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు.

**- సేవే వారి జీవన విధానం**

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువు ఆగకూడదనే లక్ష్యంతో సహాయం అందిస్తున్నారు. పేద విద్యార్థులకు విద్యా మార్గదర్శకత్వం కల్పిస్తూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. విద్యతో పాటు సామాజిక బాధ్యతలను పిల్లలకు నేర్పిస్తూ విలువలతో కూడిన పెంపకాన్ని అందిస్తున్నారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన విజయం శరత్ చంద్ర సాధించిన ఘన విజయం నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అతని ప్రయాణం లక్ష ్యసాధనకు కృషి, పట్టుదల ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. అతని విజయం వేలాది మంది విద్యార్థుల్లో కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది.




**- మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్ష**

భవిష్యత్తులో ఐఐటీలో ప్రవేశించి మరింత ఉన్నత ప్రతిభ కనబర్చి దేశానికి, సమాజానికి సేవ చేయాలని శరత్ చంద్ర సంకల్పించాడు. అతను ఇంకా ఎన్నో విజయాలు సాధించి ఆదివాసీ సమాజానికి మరింత గౌరవం తీసుకురావాలని ఆదివాసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఆదివాసీ విద్యా సహాయ కేంద్రం, గొండ్వానా ఫౌండేషన్ సభ్యులు, బంధుమిత్రులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# నమ్మించి నట్టేట ముంచారు: నకిలీ విత్తనాలతో నిలువు దోపిడీ!

### అధిక దిగుబడి ఆశ చూపి శ్రీకర్ కంపెనీ పేరిట మోసం

### లబోదిబోమంటున్న దమ్మపేట మండల రైతు దార ప్రసాద్

*దమ్మపేట, జూన్ 1 ప్రభాతవార్త:*

అన్నదాతను నమ్మించి నట్టేట ముంచారు నకిలీ విత్తన ఆర్గనైజర్లు. అధిక దిగుబడి వస్తుందని ఆశ చూపి, తీరా పంట చేతికొచ్చే సమయానికి చేతులెత్తేసి రైతుల నోట్లో మట్టి కొట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో మొక్కజొన్న విత్తనాల పేరిట జరిగిన ఈ ఘోర మోసం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**మాయమాటలు నమ్మి.. మట్టిపాలై!**

మండలంలోని గట్టుగూడెం గ్రామానికి చెందిన రైతు దార ప్రసాద్‌కు మొద్దులగూడెం గ్రామానికి చెందిన శివ,



నాచారానికి చెందిన కొప్పుల పుల్లారావు అనే సీడ్ ఆర్గనైజర్లు తారసపడ్డారు. 'శ్రీకర్ కంపెనీ'కి చెందిన మొక్కజొన్న విత్తనాలు వేస్తే ఎకరాకు ఏకంగా 6.5 టన్నుల బంపర్ దిగుబడి వస్తుందంటూ సదరు ఆర్గనైజర్లు మాయమాటలు చెప్పారు. వారి మాటలు నమ్మిన రైతు తన పొలంలో ఆ విత్తనాలను సాగు చేశారు. తీరా పంట వెన్ను తీసే సమయానికి నాణ్యత లోపించడం గమనించిన రైతు.. ఎక్కువ భాగం తొక్కేయాల్సి వచ్చింది. నకిలీ విత్తనాల వల్లే పంట పాడైందని గుర్తించి ఆర్గనైజర్లను నిలదీయగా.."కంపెనీ నిబంధనల ప్రకారం మీకు పూర్తి నష్టపరిహారం ఇప్పిస్తాం" అంటూ అప్పట్లో నమ్మబలికారు.

**దిక్కున్న చోట చెప్పుకోమంటూ బెదిరింపులు:**

పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో, నష్టపోయిన బాధితుడు నష్టపరిహారం గురించి అడగడానికి వెళ్లగా ఆర్గనైజర్ల అసలు రంగు బయటపడింది."నీకు ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదు.. ఏం చేసుకుంటావో చేసుకో, దిక్కున్న చోట చెప్పుకో" అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ బాధితుడిని తీవ్రంగా అవమానించారు. పెట్టుబడి అంతా పోయి, ఆర్గనైజర్లు చేతులెత్తేయడంతో బాధిత రైతు దార ప్రసాద్ అబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల చుట్టూ తిరిగినా శూన్యం:**

ఈ మోసంపై బాధితుడు న్యాయం కోసం వ్యవసాయ శాఖ అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయింది. అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు గత మూడు రోజులుగా పొంతన లేని సమాధానాలు చెబుతూ బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని రైతు ఆరోపిస్తున్నారు.

**మరోవైపు ఈ విషయమై పోలీసులను ఆశ్రయించగా..**"వ్యవసాయ శాఖ అధికారుల నుండి వచ్చే నివేదిక (రిపోర్ట్) ఆధారంగానే తాము చర్యలు తీసుకోగలమని" చెప్పడం గమనార్హం. అటు అగ్రికల్చర్ అధికారులు పట్టించుకోక, ఇటు పోలీసులు రిపోర్ట్ అడుగుతుండడంతో న్యాయం ఎక్కడో తెలియక బాధిత రైతు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని, మోసానికి పాల్పడిన ఆర్గనైజర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్ చేస్తున్నారు.

## నేటి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

*అశ్వారావుపేట అర్బన్, జూన్ 1 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశానుసారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు అనగా జూన్ 2 మంగళవారం అశ్వారావుపేట మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించ బడుతుందని మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ రమేష్ దంపతులు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ రక్తదాన శిబిరాన్ని మండలం లోని యువకులు, పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## వికసిత్ భారత్ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ విద్యార్థులు

*అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త:*

విజయవాడలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "వికసిత్ భారత్ యంగ్



ప్రొఫెషనల్ రౌండ్ టేబుల్ సమావేశం"లో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత కుమార్ ఆధ్వర్యంలో ఈ ప్రతినిధి బృందం సదస్సుకు హాజరైంది. దేశ సమగ్ర అభివృద్ధి, యువత పాత్రే లక్ష్యంగా సాగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం నుండి ఇద్దరు (2), అలాగే ద్వితీయ సంవత్సరం నుండి ఆరుగురు (6) విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. భవిష్యత్తు భారత నిర్మాణంలో యువ వృత్తినిపుణుల ఆలోచనలు, వ్యవసాయ రంగంలో ఆధునిక పోకడలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు. ఈ పర్యటనను, విద్యార్థుల భాగస్వామ్యాన్ని కళాశాల ఎనఎసఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి స్రవంతి, డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్ శ్రీజన్‌లు దగ్గరుండి సమన్వయం చేశారు. జాతీయ స్థాయి ప్రాధాన్యత కలిగిన ఇలాంటి సదస్సులో పాల్గొనడం వల్ల విద్యార్థులకు దేశాభివృద్ధిపై మరింత అవగాహన పెరుగుతుందని ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎంఎస్‌పి ఆర్డర్ కాపీల దగ్ధం

*అశ్వారావుపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక జీవోకు వ్యతిరేకంగా ఎంఎస్‌పి ఆర్డర్ కాపీలను మండలంలోని కావిడగుండ్ల గ్రామంలో ఎస్‌కెఎం ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పోతురాజు, ప్రభాకర్, కల్లన్నలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీవోలు దేశంలోని రైతాంగాన్ని, సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టేసేలా ఉన్నాయని మండిపడ్డారు. దేశానికి వెన్నెముక అయిన రైతును విస్మరించి, అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, రైతుల నోట్లో మట్టి కొట్టేలా కేంద్ర పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులకు కనీస మద్దతు ధర (వీళీశ) కల్పిస్తామని నమ్మబలికిన మోడీ ప్రభుత్వం, ఇప్పుడు నల్ల చట్టాలను, జీవోలను దొడ్డిదారిన తెచ్చి రైతుల భూములను, పంటలను కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టాలని చూస్తోందని విమర్శించారు.

## నేడు మండలంలో మంత్రి తుమ్మల పర్యటన

*అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, కోపరేటివ్, హాండ్లూమ్, టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు అనగా మంగళవారం అశ్వారావుపేట మండలంలో పర్యటించనున్నారు. మండలంలోని అశ్వారావుపేట, రామన్నగూడెం మధ్యగల అంకమ్మ చెరువు ఫ్లెడ్ ఫ్లో కెనాల్‌ను పరిశీలించనున్నారు.




## రికార్డ్ స్థాయిలో ఆయిల్ పామ్ గెలల ధర

*దమ్మపేట రూరల్ జూన్ 1 ప్రభావత వార్త :*



ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు రూ :351/పెరిగినట్లు ఆయిల్ ఫెడ్ అధికారులు తెలిపారు. ఏప్రిల్ నెలలో టన్నుకు రూ:23,50/ లు ఉండగా మే నెలలో పామాయిల్ గెలల ధర రూ :23,852/గా ఆయిల్ ఫెడ్ అధికారులు ప్రకటించారు. ఇప్పటివరకు ఇదే అత్యధిక ధరగా రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

### ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యుత్ కనెక్షన్లు ఉచితం

*దమ్మపేట రూరల్ జూన్ 1 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం జూన్ 1న రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం చేస్తున్న తరుణంలో మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలను సోమవారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబులతో పాటు కాంగ్రెస్ నాయకులను శాలువతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మల్లారం గ్రామ శివారులో కరెంట్ లేకుండా నివాసం ఉంటున్న సుమారు 60 కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ లైన్‌కు 1 కిలోమీటర్ లోపు కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకునే గృహ వినియోగదారులకు ప్రభుత్వం దూరం ఆధారిత ఛార్జీలను రద్దు చేసి, నేరుగా సామర్థం లోడ్ ఆధారిత ఫిక్స్‌డ్ ఛార్జీలను అందుబాటులోకి తెచ్చిందని దమ్మపేట ఏ.ఇ సాయి కిరణ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు కొత్త విద్యుత్ కనెక్షన్లు పొందేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ రాయితీలను, తక్కువ సామర్థ్యపు కనెక్షన్లకు ప్రత్యేక వెసులుబాట్లను కనిపిస్తుందని త్వరలోనే యల్.టి లైన్ లాగి, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ఇస్తామన్నారు. విద్యుత్ కనెక్షన్ కొరకు ఆధార్, కులం సర్టిఫికెట్, పంచాయతీ తరపున నివాస ధృవీకరణ సర్టిఫికెట్ ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలో విద్యుత్ ఓల్టేజ్ లోడ్ పునరుద్ధరించడానికి మూడు కొత్త ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, ధర్మసోతు పద్మ, పూనెం పోలమ్మ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాసరోజు రామబ్రహ్మం, రామారావు, చిన్నశెట్టి గోపి, పగడాల కృష్ణారావు, గట్ల సర్వేశ్వరరావు, చక్రపు మల్లేశ్వరరావు, రొయ్యల కుమార్, వనమాల శ్రీనివాసరావు, శంకరవర అయ్యప్ప, మళ్ళా చిన్నా తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహాలు ప్రారంభించిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి జూన్ 1 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని దృక్పథంతో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలు చొప్పున మొదటి దశలో మంజూరు చేశారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్, మసీదు రోడ్లో ఐదుగురు లబ్ధిదారులు ఇందిరమ్మ గృహాలను నిర్మించుకోగా అట్టి గృహాలను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి గూడు కోసం ఎదురుచూస్తున్న పేదవాడికి ఇందిరమ్మ పాలనలో అవకాశం లభించిందని, ఆమె అన్నారు. గత ప్రభుత్వా లు పేదవాడికి ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని, నివాసగృహాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారని పేదవాడి బాధలను ఇందిరమ్మ పాలనలో అర్థం చేసుకొని ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా అందించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల నిర్మించుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని రాష్ట్రంలోని సత్తుపల్లి నియోజకవర్గం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. మొదటి దశలో 3500 ఇందిరమ్మ గృహాలు నియోజకవర్గానికి అందించగా, జూన్ రెండు నుంచి రెండో విడతగా ఇందిరామ్మ గృహాలను ప్రభుత్వం విడుదల వేస్తుందని అర్హులైనప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు



ఇచ్చి తీరుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, కౌన్సిలర్స్ గ్రాండ్ మోలాలి, వీరి వాడఅపర్ణనాగభూషణం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల్ పాషా, సింగల్ సామ్యూల్, నాగళ్ళ నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ రవితేజ, విద్యుత్తు ఏ ఈ శరత్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.




## జూన్ 3న సత్తుపల్లి జిఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా ముట్టడి...

### - ఎఐటియుసి కార్యదర్శి సముద్రాల సుధాకర్...

**సత్తుపల్లి జూన్ 1 ప్రభాతవార్త:**



సింగరేణిలో పెండింగ్లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు పోస్టింగ్ ఇవ్వాలని, మెడికల్ ఆన్ ఫిట్ అయ్యి పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న కార్మికుల వారసులకు న్యాయం చేయాలని తదితర డిమాండ్స్ తో జూన్ 3వ తారీఖున సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు తలపెట్టిన భారీ ధర్నా ముట్టడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు హాజరుకావాలని ఏఐటీయూసీ కార్యదర్శి సముద్రాల సుధాకర్ సోమవారం పత్రికలకు తెలిపారు. సుమారు 350కి పైగా డిపెండెంట్ ఉద్యోగాల పోస్టింగ్లు పెండింగ్లో ఉన్నాయని, మెడికల్ ఫిట్ అయినప్పటికీ ఉద్యోగాలు ఇవ్వకుండా యాజమాన్యం నిరక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే డిపెండెంట్ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వారికి వెంటనే పోస్టింగ్లు ఇచ్చి డిపెండెంట్లకు న్యాయం చేసి డిపెండెంట్ కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకోవాలనిఆయనకోరారు. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల పోస్టింగ్లు ఇవ్వాలి, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 3వ తేదీన సాయంత్రం 3.00 గంటలకు సత్తుపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు జరుగు భారీ ధర్నా ముట్టడి కార్యక్రమానికి డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న డిపెండెంట్లు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని సత్తుపల్లి ఎఐటియుసి కార్యదర్శి సముద్రాల సుధాకర్ కోరారు.

## అంబేద్కర్ భవన్ ధోబిగాడ్ట్ నిర్మాణాలు పూర్తి చేయండి...

### - అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే....

**సత్తుపల్లి జూన్ 1 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ భవన్, ఏం సూర్ రోడ్ లోని దోబిగాట్ భవన నిర్మాణాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్లు సోమవారం పరిశీలించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా పనులు వేగవంతంగా నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ,ఎమ్మెల్యే ఆదేశించారు. శాశ్వతమైనటువంటి ఈ పనులు విషయంలో నాణ్యత ప్రమాణాలలో రాజీ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె నరసింహ, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా కమలపాషా, ఏఎంసీ చైర్మన్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ ఏ ఈ సురేష్, అధికారులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు ఎండి కమల్ పాషా, కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ మట్ట సోదరున్ని దశదిన కార్యక్రమాలో పాల్గొన్న ఎమ్మెల్యే...

**సత్తుపల్లి జూన్ 1 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆషా హాస్పిటల్ రోడ్ లో నివాసముంటున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ సోదరుడు డాక్టర్ మట్టా బాబురావు ఇటీవల మృతి చెందారు. ఆయన దశ దీన కర్మ కార్యక్రమమాలు సోమవారం ఆయన స్వగృహంలో నిర్వహించగా శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబులు పాల్గొని బాబురావు చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే నిర్ణయాన్ని నిలుపుదల చేయాలి

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు

**పెనుబల్లి, జూన్ 01, ప్రభాతవార్త:** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే నిర్ణయాన్ని నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు డిమాండ్ చేశారు. సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సూర్యనారాయణ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుత, రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన మూడో డిస్కం ( కిసాన్) ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, మూడో డిస్కం వల్ల వినియోగదారులకు పెనుబారం పడుతుందని, దానిని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను డిస్కం పేరుతో మరోసారి మోసానికి తెర లేపారని, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తారని ఒక్కొక్క మీటరుకు 25 వేల రూపాయలు చొప్పున వసూలు చేస్తారని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయటం కోసం స్మార్ట్ పీటర్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకరించే ప్రమాదం ఉందని, కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తే, రాష్ట్రంలో ఉన్న రైతాంగం, పేద, సన్న, చిన్న కారు రైతులు రోడ్డున పడవలసి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ చిరంజీవి, నల్లమల్ల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, చిట్టి మొదు కృష్ణ, మేకల బాజీ, వడ్డేపల్లి రవీంద్ర, చిల్లి మత సీతారాములు, చిల్లిమంత గోపి తదితరులు పాల్గొన్నారు.



## అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్...

**సత్తుపల్లి జూన్ 1 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి అటవీ అభివృద్ధి సంస్థ డివిజన్ కార్యాలయం లో సోమవారం డివిజనల్ మేనేజర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ సిబ్బంది అటవీ అభివృద్ధి సంస్థ సిబ్బంది సంయుక్తంగా పాల్గొని



కార్యాలయం ఆవరణ లో శుభ్రం చేసి డిఎం చంద్రమోహన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ లో సత్తా చాటిన టేకులపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు

**పెనుబల్లి, జూన్ 01, ప్రభాతవార్త:**

తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ టేకులపల్లి విద్యార్థులు యు. లోకేశ్వరి, పి వెంకట లక్ష్మీ ౖ ప్రసన్నకుమారి బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించి మోడల్ స్కూల్ సత్తా చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు. 2026 27 విద్యా సంవత్సరానికి 6 నుంచి 10వ తరగతి వరకు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం కు ఆన్లైన్ దరఖాస్తు చేసిన విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక జాబితా గ్రూపుల వారీగా కాలేజ్ నోటీస్ బోర్డ్ పై పెట్టడం జరిగింది. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లు ఆన్లైన్ దరఖాస్తు ఫారం,ఆన్లైన్ టెన్త్ మెమో, బోనఫైడ్,ఆధార్





కార్డు జిరాక్స్ మరియు ఒరిజినల్ టెన్త్ టిసి తీసుకొని జూన్ 1, 2, 3 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు స్కూల్లో సిబ్బందిని సంప్రదించి అడ్మిషన్ పొందవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ టీబి రూపస్ తెలిపారు.

## 'దర్బార్' దరఖాస్తుకు పరిష్కారమేది..?

**స్వయంగా మంత్రికే మొరపెట్టినాకనికరించని అధికారులు..**

**జాబ్ కార్డ్ దఖాస్తుదారునికినేటికీ దక్కని ఉపాధికి హామీ..**

**పట్టించుకోని ఏపీవో, కిందిస్థాయి సిబ్బంది**

**సర్వత్రా విమర్శలకు గురవుతున్న ప్రజాపాలఅధికారుల తీరుపై**

**గుస్సుమంటున్న మండలవాసులు**

*కూసుమంచి, జూన్ 1 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సత్వర పరిష్కారం లభించాలని జిల్లా అధికారులందరినీ ఒకే వేదికవద్దకు రప్పించి ప్రజల సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిలో సత్వర పరిష్కారం అయ్యే వాటిని వెంటనే అప్పటికప్పుడు పరిష్కరించాలని స్వయాన మంత్రి సూచించారు. వారంలో పరిష్కారం అయ్యే సమస్యలను వారంలోగా, నెల, మూడు నెలల కాలంలో సమస్యలన్నీ పరిష్కరించబడాలని అనేక వేదికలపై దిక్కులు పెక్కటిల్లేలా మొత్తుకుని చెప్పినా, కూసుమంచి మండల అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనేది తేటతెల్లమైంది. పాలేరు నవోదయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామానికి చెందిన దరఖాస్తుదారు మామిడాల వినోద ఉపాధి హామీ జాబ్ కార్డు మంజూరుచేయాలని దరఖాస్తు స్వయానా మంత్రికే అందజేయగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను జాబ్ కార్డు వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయినా ఇప్పటివరకు జాబ్ కార్డు మంజూరు కాకపోవడంతో సంబంధిత లబ్ధిదారు మండల




అధికారులచుట్టూ, గ్రామస్థాయిలో అధికారుల చుట్టూ తిరిగి, విసిగి వేసారి ఆఖరుకు ప్రజాప్రభుత్వం అంటే ఇదేనా..? ఉపాధి హామీ జాబ్ కార్డ్ దరఖాస్తే ఇంతవరకు పరిష్కారం కాకపోతే, ఇంకా జఠిలమైన సమస్యలకు పరిష్కారం దొరికేనా..? మంత్రి చెప్పినా అధికారులు పెడచెవిన పెట్టారని దరఖాస్తు దారులు వాపోతున్నారు.

**ఆన్ లైన్ కావడంలేదని బుకాయిస్తున్నారు..**

దరఖాస్తు దారు గతంలో ఖమ్మం రూరల్ మండలంలో నివాసం ఉండగా జాబ్ కార్డు మంజూరుకాగా, ప్రస్తుతం నివాసం కూసుమంచి మండలానికి మారారు. అయితే ఖమ్మంరూరల్ మండలంలో జాబ్ కార్డు రద్దుచేయించుకుని వస్తేనే కూసుమంచి మండలంలో నమోదు చేస్తామని చెప్పగా అక్కడ రద్దు చేయించామని తెలిపారు. అయినా కూసుమంచి మండలంలో నమోదు చేయడంలేదు. మరలా ఖమ్మంరూరల్ మండలంలో సంప్రదించి ఆధార్ కార్డు నంబర్ తెలపగా ఈ ఆధార్ కార్డుపై తెలంగాణ రాష్ట్రంలో ఏవ్యక్తికి జాబ్ కార్డు మంజూరు లేదని తెలిపారని, అయినా కూసుమంచి అధికారులు తిప్పలు పెడుతున్నారని వాపోయారు.

**పట్టించుకోని ఎంపీడీవో, ఏపీవో..?**

జాబ్ కార్డు మంజూరువిషయంపై ఎంపీడీవోను, ఏపీవోను సంప్రదిస్తే కనీసం పట్టించుకోవడంలేదు. గ్రామపంచాయతీ కార్యదర్శిని, ఫీల్డ్ అసిస్టెంట్ ను సంబంధిత సిబ్బందిని అందరినీ అడిగినా పట్టించుకోవడంలేదని సంబంధిత దరఖాస్తు దారు వాపోతున్నారు. ఏదిఏమైనా ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్య ఎక్కడ ఉత్పన్నమవుతుందో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని దరఖాస్తుదారునికి న్యాయం చేయాలని మండలప్రజలు కోరుతున్నారు.




## సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**నాచేపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ తన్నీరు సత్యనారాయణ వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:*

నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి పిఏసిఎస్ ఛైర్మన్



తన్నీరు సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం నందు రైతులకు అవసరమైన పచ్చిరో (జీలుగులు ) విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ ఛైర్మన్ తన్నీరు సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో పచ్చిరొట్ట విత్తనాలు వెదజల్లుకుని భూసారని పెంచుకోవాలని, తద్వారా పంట దిగుబడును పెంచుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ రేగళ్ల రవి, డైరెక్టర్లు మందడి వెంకట రామారావు, పొన్నం శివరాజు, సిరికొండ బ్రహ్మం, గంటా జగన్, మందడి భుజంగరావు, నల్లాని మల్లికార్జున్, సీఈవో కె.వి రత్నం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నకిలీలపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి..

**మండల ఏవో రామడుగు వాణి**

*కూసుమంచి, జూన్ 1 (ప్రభాతవార్త) :*

రైతులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి సూచించారు. కూసుమంచి మండలంలోని గైగొల్లపల్లి గ్రామంలో మండల ఏవో రామడుగు వాణి రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే అనర్ధాలు వాటిని ఏ విధంగా భూమిలో కలియదున్నాలి అనే అంశంపై రైతులకు వివరించడం జరిగింది. అనంతరం నిషేధిత హెచ్ టీ పత్తిసాగు, విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, విచక్షణా రహితంగా ఎరువులను వాడటం వలన కలిగే అనర్ధాలు, నానో ఎరువుల వినియోగం, నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ, మరెవరైనా వ్యక్తులు గాని విత్తనాలను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు. అనంతరం రైతులతో పంట అవశేషాలు ఇకపై తగలబెట్టబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష సైదులు, వ్యవసాయ విస్తరణ అధికారి అవినాష్, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.



## జానకి రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన కొడాలి గోవిందరావు

*నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:*

ఇటీవల బుద్దారం గ్రామం నందు మృతి చెందిన కోడె జానకిరామయ్య దశదిన కార్యక్రమంకు సోమవారం హాజరైన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు మృతుడు కోడె జానకిరామయ్య చిత్రపటంకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి



కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు, ఏఎంసి మాజీ మార్కెట్ ఛైర్మన్ శాఖమూరి రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, నంబూరి రామారావు, ఆరెకట్ల గురవయ్య, నల్లాని మల్లికార్జునరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల వేతనం నుండి 1.5 శాతం మినహాయింపు చేయడం అన్యాయం

**టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిటీ.వెంగళరావు వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:*

ఉద్యోగుల మే నెల వేతనం నుండి ఈ.హెచ్.ఎస్ కోసం 1.5 శాతం వేతనాన్ని ప్రభుత్వం బలవంతంగా మినహాయింపు చేయడం అన్యాయమని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.వెంగళరావు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లిలో స్థానిక విలేకరులతో టీ.వెంగళరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎటువంటి విధి,విధానాలు రూపొందించకుండా మినహాయించిన వేతనాన్ని ఉద్యోగుల ఎకౌంటుకు జమ చేయాలని చూడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వం ఎంప్లాయిస్ ఆరోగ్య పథకం కోసం ఉద్యోగుల మే నెల వేతనం నుండి ఒకటి పాయింట్ ఐదు(1.5 శాతం) మినహాయిస్తూ పేస్లిప్స్ జనరేట్ చేశారు. ఆరోగ్య పథకానికి సంబంధించి విధి,విధానాలు రూపొందించకుండా, కనీసం డ్రాయింగ్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం దొడ్డిదారిన ఉద్యోగుల వేతనం నుండి 1.5 శాతం మినహాయింపు చేయడం పట్ల ఆయన ఆక్షేపణ తెలిపారు. రాష్ట్రంలోని ఏ హాస్పిటల్స్ లో ఈ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తున్నారనే స్పష్టత లేదన్నారు. భార్యాభర్తలు ఉద్యోగులైన సందర్భాలలో,



తల్లిదండ్రులు ఉద్యోగులైన సందర్భాల్లో, వేతన మినహాయింపులు ఏ విధంగా చేస్తారనే నిబంధనలు రూపొందించకుండానే ప్రతి ఉద్యోగి నుండి మినహాయింపు చేశారని ఆయన చెప్పారు. ఇది అక్రమమైన చర్యగా ఆయన అభివర్ణించారు. హెల్త్ కార్డులు జారీ చేయకుండా, టీచర్ల అనుమతి తీసుకోకుండా మినహాయించిన 1.5 శాతం వేతనాన్నీ ఉద్యోగుల ఎకౌంటుకు వెంటనే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వీస్ రిజిస్టర్ డిజిటలైజేషన్ ప్రక్రియలో ఉపాధ్యాయులను నిమగ్నం చేసి, గందరగోళ పరిస్థితి సృష్టించి, ఉపాధ్యాయ వేతనాలను, మినహాయించటం సరైన చర్య కాదని ఆయన చెప్పారు. సర్వీస్ రిజిస్టర్ డిజిటలైజేషన్ ప్రక్రియ రాష్ట్రం మొత్తంగా చూసిన 50 శాతం ఉపాధ్యాయులు అప్డేట్ చేయలేదని, అందువలన ఉద్యోగ ఉపాధ్యాయులు గందరగోళ్ల పరిస్థితిలో ఉన్నారన్నారు. ఈ పరిస్థితుల్లో సర్వీసు రిజిస్టర్ డిజిటలైజేషన్ ప్రక్రియని జూన్ 30 వరకు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అసంభత విధానాలను వెంటనే సరిదిద్దుకోకపోతే దీని పై టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు డిమాండ్**

*నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మలిదశ ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యమకారుల బృందం సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం, తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలు అర్పించిన యువతీ, యువకులను తెలంగాణ ఉద్యమ అమర వీరులుగా గుర్తించి, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యగం తో పాటు రూ.25 వేలు నెలవారి అమరవీరులకు గౌరవ పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాటి నుండి 2014 జూన్ 02 వ తేదీ వరకు పోరాడిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తెలంగాణ ఉద్యమ వీరుల గుర్తింపు కార్డులు, ఉచిత వైద్యం, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలము కేటాయించి, ఇంటి నిర్మాణము కొరకు రూ.10 లక్షలు నిధులు వెంటనే



మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు దేశబోయిన శ్రీనివాసరావు, జి.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన బి ఆర్ఎస్ బానోత్ మనీషా లక్ష్మి

*కారేపల్లి,జూన్1 ప్రభాతవార్త*

వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్లాల్ తనయురాలు బానోత్ మనీషా లక్ష్మి ృసోమవారం సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించారు.ముందుగా భాగ్యనగర్ తండాలోని అజ్మీరా కిరణ్ నూతనంగా



ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్ షాప్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభి చారు.అనంతరం సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకోడొత్ జగన్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భాగ్యనగర్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సిలర్-సుజాత ఇంట్లో తేనీటి విందులో! !!పాల్గొన్నారు.కారేపల్లిలో ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సోమందుల నాగరాజు ఆరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకున్నారు.తదుపరి జిల్లా మైనారిటీ నాయకులు ఎస్.కె గౌసద్దీన్ నివాసంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ముచ్చటించారు.ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేయాలని రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష ్యంగా కార్యకర్తలు శ్రమించాలని అన్నారు.ఈ పర్యటనలో మండల మాజీ జడ్పీటీసీ వాంకొడొత్ జగన్ నాయక్,డొంకన రవీందర్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సుజాత బన్సీలాల్,ఎస్.కె గౌస్ ఉద్దీన్,మాజీ సర్పంచ్లు జర్పాల హచ్చు,మోహన్,జడల కళ్యాణ్, ధారావత్ వికాస్,బానోత్ రాజేష్,మణికొండ నాగేశ్వరరావు,తెలగొర్ల రామారావు,మురళి,పేర్ని వెంకటేశ్వర్లు,పొడుగు హరీష్,రమేష్,మూతి కోటేశ్వరరావు,అజ్మీరా రవి,వెంకట్, ఖలీల్ ఉల్లా ఖాన్,సురేష్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిదినాలను వినియోగించుకోవాలి

### గాదెపాడు సర్పంచ్ రంజిత్

*కారేపల్లి : జూన్1 ప్రభాతవార్త*

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలని మండల సర్పంచు ల సంఘం అధ్యక్షుడు, గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ సూచించారు . గాదెపాడు



గ్రామపంచాయతీ పరిధిలోని పొడుగు లక్ష్మయ్య కుంటలో ఉపాధి హామీ పనులను గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున ఉదయం 5: 30 గంటలకు ఉపాధి హామీ కూలీలు పనిలో పాల్గొంటున్నారని తెలిపారు. జాబ్ కార్డు ఉండి పని దినాలను వినియోగించుకోలేని వారి జాబ్ కార్డులను హోల్డ్ లో పెట్టడం జరుగుతుందని, అందుకే అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కల్తి నాగేశ్వరరావు , ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోత్ కేవలా, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ లో కాంస్య పతకం

*కారేపల్లి జూన్ 1 ప్రభాతవార్త*

సింగరేణి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కొడెం రాణి ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ లో కాంస్య పతకం సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రాణి ఇటీవల హర్యానాలో జరిగిన ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించారు. గాంధీనగర్ గ్రామంలో నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన రాణి, కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ, క్రీడారంగంలో రాణిస్తూ ,వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని, కాంస్య పతకంతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. పోటీలో విజయం సాధించిన రాణిని పోలీసు ఉన్నతాధికారులు, తోటి ఉద్యోగులు, గ్రామస్తులు అభినందించారు.



## వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయాలి...

### ఇన్చార్జి ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్.

*.కారేపల్లి జూన్ 1 ప్రభాతవార్త*

రాబోయే కాలంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తం చేయాలని ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ ఎమ్మార్వో ఒరుగంటి వెంకటేశ్వర్లు అన్నారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులతో వరదలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గత సంవత్సరం వర్షా కాలంలో మండలంలోని 14 ప్రాంతాలలో వరద నీరు



రహదారులపై లో లెవెల్ బ్రిడ్జిలు ప్రవహించటం అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలు క్రింద వరద నీరు వాహనాల రాకపోకలకు ప్రజలకు జరిగిన ఇబ్బందులను గుర్తించడం జరిగిందన్నారు. దీని కనుగుణంగా ప్రాంతాలలతోపాటు మిగతా ప్రాంతాలలో కూడా అప్రమత్తంగా ఉండాలని, రానున్న వర్షాకాలం సీజన్లో చెరువులు, లో లెవెల్ బ్రిడ్జిలు, వాగులు, పొంగి ప్రభవించే అవకాశం ఉండటంతో ఆ ప్రాంతంలో ప్రజలను అప్రమత్తంగా చేసి జాగ్రత్తలు పాటించాల్సిన బాధ్యత వివిధ శాఖల అధికారులపై ఉందన్నారు.పశువులు వర్షంలో కాయడానికి వెళ్లకుండా చూడాలని, చేపలు పట్టుకోవటానికి ప్రజలు వెళ్లకుండా చూసే బాధ్యత గ్రామస్థాయి ఉద్యోగస్తులపై ఉందని సూచించారు. అదేవిధంగా పాడుబడ్డ ఇండ్లను గుర్తించి వర్షాకాలంలో ఆవాసాలలో ఉండకుండా ఆ ఇంటి యజమానికి అవగాహన కల్పించి సహాయక కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.. వర్షాకాలంలో విద్యుత్తు స్తంభాలు ట్రాన్స్ఫార్మర్స్, లెవెన్ కె.వి దగ్గర ఉండకూడదని తెలియచేశారు. వర్షాకాలంలో నీటి ట్యాంకులను శుభ్రపరిచి ప్రతి ట్యాంక్లో క్లోరినేషన్ చేయాలని, శానిటేషన్ కు బ్లీచింగ్, సున్నం ప్రతి గ్రామపంచాయితీలో స్టాక్ ఉండాలని కార్యదర్శులను కోరారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ రాజశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ నరేందర్ రావు, నాగయ్య, హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

### సకాలంలో లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

### సర్పంచ్ బాలు నాయక్

*కారేపల్లి జూన్ 1 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని రావోజి తండా గ్రామ సర్పంచ్ భూక్య బాలు నాయక్ అన్నారు. మండల పరిధిలోని రావో జీ తండా గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని ఈ అవకాశాన్ని స్థానికులు వినియో గించుకో వాలన్నారు. పూరి గుడిసె రేకుల ఇల్లు లేకుండా ఆర్థికపరంగా ప్రభుత్వానికి



ఇబ్బంది ఉన్న ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య బాలు, వార్డు మెంబర్ వాంకుడోత్ పద్మ, లబ్ధిదారులు వంకటోత్ శ్రీను, గ్రామ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్, గ్రామస్తులు, వి నాగేష్ పి నాగేశ్వరరావు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

*దమ్మపేట, జూన్ 1 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం జూన్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలను సోమవారం దమ్మపేటలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, పట్టణ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు లకు మిఠాయిలు



తినిపించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్టంలో సొంతిల్లు లేని పేదలు, భూమి లేని నిరుపేదలు, నిరాశ్రయులైన కుటుంబాలకు శాశ్వత గృహాలను నిర్మించుకునే అందుకు దశలవారీగా పూర్తి సబ్సిడీతో రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందించి నిరు పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, అశ్వారావుపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం మల్లారం గ్రామ శివారులో కొన్నేళ్లుగా కరెంట్ లేకుండా నివాసం ఉంటున్న సుమారు 60 కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ లైన్కు 1 కిలోమీటర్ లోపు కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకునే గృహ వినియోగదారులకు ప్రభుత్వం దూరం ఆధారిత ఛార్జీలను రద్దు చేసి, నేరుగా సామర్థం లోడ్ ఆధారిత ఫిక్స్డ్ ఛార్జీలను అందుబాటులోకి తెచ్చిన సందర్భంగా దమ్మపేట ఏ.ఇ సాయి కిరణ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు కొత్త విద్యుత్ కనెక్షన్లు పొందేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ రాయితీలను, తక్కువ సామర్థ్యపు కనెక్షన్లకు ప్రత్యేక వెసులుబాట్లను కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మల్లారం లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్

*తల్లాడ జూన్ 1 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ప్రారంభించారు సోమవారం ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు ఉపసర్పంచ్ యశోదతో కలిసి ఇంటిని ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బలహీన వర్గాలకు ఇందిరమ్మ పేరుతో ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుడికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసిందని గుర్తు చేశారు నిర్దేశిత గడువులోగా లబ్ధిదారులు గృహాలను పూర్తి చేయడం పట్ల హర్షం వెలుబుచ్చారు ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, అయినాల రామలింగేశ్వర రావు, దుగ్గిదేవర సీతారామయ్య,మేడి సీతారాములు,ధారావత్ శ్రీనివాసరావు, బెల్లంకొండ అంజయ్య,పంచాయతీ కార్యదర్శి షేక్ సిద్ధిక్ మియా,జిపిఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు



## మల్లారం లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్

**తల్లాడ జూన్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ప్రారంభించారు సోమవారం ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు ఉపసర్పంచ్ యశోదతో కలిసి ఇంటిని ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బలహీన వర్గాలకు ఇందిరమ్మ పేరుతో ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుడికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసిందని గుర్తు చేశారు నిర్దేశిత గడువులోగా లబ్ధిదారులు గృహాలను పూర్తి చేయడం పట్ల హర్షం వెలుబుచ్చారు ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, అయినాల రామలింగేశ్వర రావు, దుగ్గిదేవర సీతారామయ్య,మేడి సీతారాములు,ధారావత్ శ్రీనివాసరావు, బెల్లంకొండ అంజయ్య,పంచాయతీ కార్యదర్శి షేక్ సిద్ధిక్ మియా,జిపిఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు

## అంజనాపురం లో కూలీలకు మజ్జిగ పంపిణీ

**ప్రభాతవార్త తల్లాడ జూన్ 1**

తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో సోమవారం ఉపాధి కూలీలకు సర్పంచ్ నల్లగొర్ల రాధ,ఉపసర్పంచ్ కేతినేని చలపతి రావు కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. అనుమోలు వీరనారాయణ కుమారుడు గోపాలరావు ఉపసర్పంచ్ ఆధ్వర్యం లో కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో కిన్నెర వెంకటేశ్వర్లు, సాయినేని ప్రసాద్, హనుమంతరావు, రామారావు, రామజోగయ్య, అంకోలు రామారావు పాల్గొన్నారు. ;;

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి కి ఘన సన్మానం

**కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన గింజల నరసింహారెడ్డి జిల్లా కాం గ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమి తులు కావడంతో సోమవారం ఆయనను గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శాలు వా కప్పి ఘనంగా సన్మానించారు.పొన్నె కల్ గ్రామం లో గత ఎనిమిది సంవత్సరా ల నుండి కామేపల్లి మండల కాంగ్రెస్ పా ర్టీ అధ్యక్షులుగా పనిచేసిన అనంతరం ఖ మ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యద ర్శి పదవి పొందినందుకుగాను పొన్నెకల్లు గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు , కార్యకర్తలు మాట్లాడుతూ మండల అధ్య క్షునిగా గింజల నరసింహారెడ్డి అందించి న సేవలు మరువలేనివి అన్నారు,అధికా రంలో లేనప్పటికీ,అధికార పార్టీ వైఫల్యాల ను ఎత్తిచూపుతూ నిరసనలు,రాస్తారోకో లు చేపడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లో రావడానికి గత అసెంబ్లీ ఎన్నికల్లో కా ర్యకర్తలను సమన్వయపరుస్తూ ప్రజల్ని చైతన్యవంతులుగా చేసి ఇల్లందు నియో జక వర్గం కు కామేపల్లి మండలం నుంచి అత్యధిక మెజార్టీ సాధించిన మండలం గా నిలిపారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధి కారం చేపట్టిన అనంతరం ప్రతి పథకా న్ని ,ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి ్మ, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు ఇలా అన్ని రకా ల పథకాలను పేద బడుగు బలహీన వ ర్గాల ప్రజలకు చేరువయేలా సేవలందిం చారని తెలిపారు.మండల అధ్యక్ష పదవి అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సే వలను గుర్తించి జిల్లా కాంగ్రెస్ కమిటీలో పదవిని ఇవ్వడం జరిగిందని ఈ సంద ర్భంగా వారి సేవలు ప్రశంసిస్తూ సన్మానిం చి ఆనందాన్ని వ్యక్త పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నెకల్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్,ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు,గ్రామ సీని యర్ కాంగ్రెస్ నాయకులు నాగండ్ల వెంక టేశ్వరరావు,వార్డు సభ్యులు సిలాసాగర పు నగేష్,కోటి,కురాకుల మల్లేష్,వల్లభనే ని అప్పారావు,గింజల వీరారెడ్డి, చెరుకు మల్ల వెంకయ్య,వడియాల వెంకటరెడ్డి, దండవుల నాగయ్య, బోరిగొర్ల రమేష్, దోమకొండ కాశయ్య,చల్లా నరసింహారా వు, కొయ్యడ తిరుమలి, బంక నాగేశ్వరా వు, నూకల సర్వయ్య, మల్లెల ఉప్పల య్య ,సిరిపంగి శంకర్,నూకల శ్రావణ్ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు మాలపోలు శేఖర్, ఆలేటి కిరణ్,బోరిగొర్ల నవీన్, మలపోలు గోపికృష్ణ, పల్లెపొంగు ఆనందరావు, సంఘం సాయి,నూకల ర మేష్ ,గద్దల రమేష్, నాగండ్ల రంగారావు రాజేష్ తదితరులు పాల్గొని నర్సింహారెడ్డి ని అభినందించారు.



## పేదోళ్ళ సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం**

**పినపాక,ప్రభాతవార్త,జూన్ 01:**

రాష్ట్రంలోని ప్రతి పేదవాని సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలో పర్యటించిన ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకంలో మండల కేంద్రం పినపాక గ్రామానికి చెందిన ఈదర రమణ అనే లబ్ధిదారు రాలి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సురక్షి తమైన, గౌరవప్రదమైన నివాసం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష ్యమని అన్నారు.సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక జీవితకాల స్వప్నమని, ఆ స్వప్నాన్ని నిజం చేసే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇల్లు పథకం లో అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నివాస సమస్యలను



పరిష్కరించి ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యామన్నారు.లబ్ధిదారురాలు ఈదర రమణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇల్లు పథకంతో నెరవేరబోతుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వం అందించిన ఈ అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,తమ కుటుంబానికి ఇది ఒక కొత్త ఆశను,భరోసాను కల్పించిందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని,ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు,జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు,ఉప సర్పంచులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో శ్రీ రమేష్‌కు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఎం. శ్రీరమేష్ జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొంది బదిలీ పై బెల్లంపల్లి ఏరియా కు వెళ్తున్న సందర్భంగా మణుగూరు ఏరియా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు మాట్లాడుతూ మిక్కిలినేని శ్రీరమేష్ ఎంతో నిబద్ధత, పట్టుదల తో పని చేసే వ్యక్తని మున్ముందు మరిన్ని పదోన్నతులు పొంది కంపెనీ అభివృద్ధి కోసం



పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, సుబ్రహ్మ ణ్యం, బుర్రా వెంకటేశ్వర్లు,, శ్రీనివాస్, జీవరత్నం,మల్లికార్జున్,మల్లేష్, జంపాల శ్రీనివాస్, రామకృష్ణ, శ్యాం వర్మ, యాకూబ్ పాషా, అశోక్, అభిలాష్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఉత్తమ ఉద్యోగులు వీరే..

**ఇల్లందు అర్బన్, జూన్ 1, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని వివిధ గనులు మరియు విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులలో అత్యుత్తమ ప్రతిభ, క్రమశిక్షణ, పనితీరు కనబరిచిన ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులు విధుల పట్ల చూపిన అంకితభావం, కష్టపడి పనిచేసే తత్వం, క్రమశిక్షణను గుర్తించి సింగరేణి సంస్థ వారిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా పనిచేసి తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అలాగే ఉద్యోగుల విజయాలలో వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు.ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులు,ఉత్తమ అధికారి,యల్. అశోక్, ఈ అండ్ ఎం విభాగం, కెఓసి2ఇల్లందు ఏరియా తరఫున ఉత్తమ అధికారిగా ఎంపికైన యల్. అశోక్‌ను కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించే కేంద్ర స్థాయి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించనున్నారు.ఉత్తమ





ఉద్యోగి,పి. రామకృష్ణ, హెడ్ ఓవర్‌మ్యాన్, కెఓసి2ఇల్లందు ఏరియాకు చెందిన ఉత్తమ ఉద్యోగులను స్థానిక జేకే కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో నిర్వహించనున్న 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు.ఈ కార్యక్రమానికి ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సహా పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## యువత విద్య క్రీడల్లో రాణించాలి

**- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**- సీఐ వెంకటప్పయ్య**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

యువత విద్య క్రీడల్లో రాణించాలని ఏజెన్సీలోని క్రీడాకారుల ప్రతిభకు కొదవలేదని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని దుమ్ముగూడెం సి ఐ వెంకటప్పయ్య అన్నారు సోమవారం పోలీస్ స్టేషన్ వద్ద దుమ్ముగూడెం యూత్ ఆధ్వర్యంలో జూన్ 6 నుంచి 10 వరకు నిర్వహిస్తున్న సూపర్ 7 క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సి ఐ వెంకట అప్పయ్య మాట్లాడుతూ మండలంలోని ఏజెన్సీ క్రీడాకారులు మంచి ప్రతిభ ఉందని వాటిని వెలికి తీసేందుకు ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని అన్నారు యువత క్రీడలతోపాటు చదువులో రాణిస్తూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు టోర్నమెంట్ నిర్వహణతో పాటు ఏజెన్సీలోని యువతను వేధిస్తున్నటువంటి గంజాయి డ్రగ్స్ రోడ్డు ప్రమాదాల భద్రతపై అవేర్నెస్ కార్యక్రమం చేపట్టడం మంచి పరిణామం అని టోర్నమెంట్ తో పాటు క్రీడల్లో పాల్గొనే యువతకు ఈ యొక్క అవేర్నెస్ కార్యక్రమం బలంగా తీసుకెళ్లాలని కోరారు ఆటలతో పాటు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని ముందుకు వచ్చిన దుమ్ముగూడెం యువతను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్మోహనాచారి నిర్వాహకులు భూపతి వంశీ సుమన్ గోవింద క్రాంతి ఆటో చింటూ పవన్ ఆర్కే తదితరులు పాల్గొన్నారు.




## ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిగా చందన

**భద్రాచలం ప్రభాతవార్త :**



బ. ౯ (దా (ది కొత్తగూడెం గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిగా చందన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఐటీడీఏ కార్యాలయంలో ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్ బాధ్యతలు అప్పగించారు. ఐటీడీఏ భద్రాచలం డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా బాధ్యతలు స్వీకరించిన చందన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తమ ఛాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పిఓ అభినందించారు.

# ఆంక్షలు లేకుండా ఆర్ఎఫ్ఓఆర్ భూములకు బోరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**- ఐటీడీఏ ముందు న్యూడెమోక్రసీ ధర్నా**

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంతంలో ఆర్ఎఫ్ఓఆర్ పట్టాలు కలిగిన గిరిజన రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా తక్షణమే త్రీఫేస్ విద్యుత్, బోరు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పీఓకు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన రైతులు తరతరాలుగా పోడు భూములను నమ్ముకుని, కేవలం వర్షాధారంపైనే పంటలు పండిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన వాతావరణం అనుకూలించక, పంటలు పండక రైతులు అప్పులపాలై కూలీలుగా మారుతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ కనెక్షన్ల విషయంలో ఐటీడీఏ, ఫారెస్ట్ అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. ఐటీడీఏ అనుమతి ఇస్తే




ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని, ఫారెస్ట్ వారు ఒప్పుకుంటే ఐటీడీఏ జాప్యం చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు గిరిజన రైతులకు ఇబ్బందులు సృష్టించకుండా, వ్యవసాయ వృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా దరఖాస్తులు రాగానే ఎలాంటి ఆంక్షలు లేకుండా తక్షణమే విద్యుత్, బోరు సౌకర్యాలు మంజూరు చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు రామ్మూర్తి, గుమ్మడి మారయ్య, ఊకే సారయ్య, పాయం హనుమంతు, ఊకే వెంకటేశ్వర్లు, ఇరప రమేష్, పోతయ్య, గుమ్మడి అమ్మక్క, సాయం రాధమ్మ, యశోద పాల్గొన్నారు.

# సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించాలి




**కల్లూరు జూన్ 1, ప్రభాతవార్త:**

ఐకెపి వివో ఏలు గత 14 రోజులుగా చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు ఐకెపి వివో ఏలు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. కనీస వేతన చట్టం అమలు పరచాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని వివో ఏల ఖాతాలో వేతనాలు నేరుగా జమ చేయాలని గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని తదితర సమస్యలపై ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందించారు. సమ్మెకు స్పందించనిచో ఉధృతం చేస్తామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఐకెపి వివో ఏ ల అధ్యక్షురాలు వేము నాగమణి కార్యదర్శి నీలవేణి నాయకులు వెంకట్రావమ్మ రజిత కళావతి మాధవి మరియమ్మ కృష్ణవేణి సహనాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి కొర్రాజుల కొలుపు జాతర ఆహ్వానం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ సీతానగరం ( నడిగడ్డ) లో జరుగుతున్న ఆదివాసి గిరిజన సాంప్రదాయాలతో జరుగుతున్న కొర్రాజుల కొలుపు జాతర మహోత్సవములకు హాజరుకావాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని జాతర కమిటీ సభ్యులు సోమవారం కలిసి ఆయనకు ఆహ్వానం అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతర కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకునేందుకు ఆదివాసి ల జాతరలను కచ్చితంగా వైభవంగా జరపాలని నేటి తరం యువతీ యువకులకు జాతర చరిత్ర ఆవశ్యకతలను తెలిసేలా కృషి చేయాలని ఆయన కోరారు జాతరకు తప్పక హాజరవుతానని జాతర కమిటీ సభ్యులకు తెలిపారు ఈ




సందర్భంగా పెద్ద పూనెంధర్మయ్య ప్రధాన పూజారి కొమరం శ్రీనివాసరావు గ్రామ పటేల్ కొమరం దామోదరరావు గౌరారపు సాంబశివరావు పూనం నాగేశ్వరరావు, పూనెం సరోజినీ పోడియం వెంకటరమణ పూనెం వీరమ్మ పోడియం చిన్నక్క పద్మ మనేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల నిరీక్షణకు తెర

- ఇందిరమ్మ రాజ్యంలో ఇళ్లు మంజూరు
- బూర్గంపహాడ్ మండలంఽ్రలో ఇందిరమ్మ ఇళ్ల సందడి
- గత ప్రభుత్వం చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందంటున్న లబ్ధిదారులు
- సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే పాయంకు జేజేలు





**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

"డబుల్ బెడ్రూం కోసం పదేళ్లు తిరిగినా దిక్కులేదు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇదే కదా ప్రజా పాలన అంటే" అంటూ బూర్గంపహాడ్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ..ఇందిరమ్మ ఇళ్ల పథకం.. కింద బూర్గంపహాడ్ మండలంలో తొలివిడత లబ్ధిదారులకు ఇళ్లు మంజూరయ్యాయి. రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్హులను గుర్తించారు.

**- బూర్గంపహాడ్ మండల లబ్ధిదారుల ఆనందం:**

**- బూరం వెంకట నరసమ్మ, రాజారావు గొమ్మూరు కాలనీ..**

"రేకుల ఇంట్లో 15 ఏళ్లుగా ఉంటున్నాం. వానాకాలం వస్తే నిద్ర ఉండదు. గత ప్రభుత్వంలో మూడు సార్లు దరఖాస్తు చేసినా ఇల్లు రాలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారు, పాయం సారు దయవల్ల ఇల్లు వచ్చింది. మా పిల్లల జీవితం బాగుపడ్డట్టే."

**- షేక్ అఫ్జల్ రాజీవ్ నగర్ సారపాక:**

"నాకు 58 ఏళ్లు. మా ఆయన వయసు 60 ఈ వయసులో ఇల్లు కట్టుకుంటానని కలలో కూడా అనుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో మా ఊరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ వచ్చిన వెంటనే గ్రామ సభ పెట్టి ఇల్లు ఇచ్చారు. ఇది నిజమైన ప్రజా ప్రభుత్వం."

**- సోమనబోయిన సరస్వతి,టేకుల చెరువు:**

"భర్త చనిపోయి 8 ఏళ్లు అవుతోంది. ఇద్దరు పిల్లలతో కిరాయి ఇంట్లో ఉంటున్నా. నెలకు రూ.1500 కిరాయి కట్టలేక అవస్థ పడేదాన్ని. స్థానిక నాయకులు చొరవతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేకంగా అధికారులతో స్వయంగా విచారించి ఇల్లు ఇప్పించారు. వారి రుణం తీర్చుకోలేనిది."

**- తాటి రామారావు, సరోజిని,వేపలగడ్డ:**

"తాను పంచాయతీలు గుమస్తాగా పనిచేస్తున్నానని తనకు రేకుల ఇల్లు కావడంతో స్థానిక నాయకుల చొరవతో తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించారు."గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం ఇళ్లు కేవలం నాయకుల అనుచరులకే వచ్చాయి. పేదోడికి అందలేదు. ఇప్పుడు కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి సారు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారు, పాయం సారు మాట మీద నిలబడ్డారు."

**- నీరుడు శ్రీను,రమణ దంపతులు, బూర్గంపహాడ్:**



"మాది కూలీ కుటుంబం. పూట గడవడమే కష్టం. ఇల్లు కట్టుకోవడం మా జన్మలో సాధ్యం కాదనుకున్నాం. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. 5 లక్షలు ఇస్తున్నారు. ఇప్పుడు మాకూ ఒక అడ్రస్ వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి సారు కి, మంత్రి సీతక్క కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారు,ఎమ్మెల్యే పాయం సారు కి కృతజ్ఞతలు."

**- నిరుపేదలకు ఇల్లు కట్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..**



"బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో బూర్గంపహాడ్ మండలానికి 50 ఇళ్లు కూడా ఇవ్వలేదు. మా కాంగ్రెస్ ప్రభుత్వం తొలి విడతలోనే మండలానికి 675 ఇళ్లు మంజూరు చేసింది. గ్రామ సభల ద్వారా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశాం. మండలంలో అర్హులైన ఒక్క పేద కుటుంబం కూడా మిగలకుండా ఇళ్లు ఇప్పించే బాధ్యత నాది' అని స్పష్టం చేశారు. రెండో విడతలో అదనంగా నియోజకవర్గ వ్యాప్తంగా 2000 మంజూరయ్యాయని జూన్ 1వ తేదీ నుండి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి రెండవ విడత ఇళ్లు మంజూరు చేయిస్తామని అన్నారు.

బూర్గంపహాడ్ మండల పరిధిలోని 18గ్రామ పంచాయతీల్లో తొలి విడతగా 675 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఇప్పటికే సగానికి పైగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు పూర్తి చేసుకున్నారు. ఇంకా కొంతమంది గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నారు. దీంతో మండల వ్యాప్తంగా పేదల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.